# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 27, మార్చి, 2023 | 16 పేజీలు


## పాతనేరస్థుల కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు

పాతనేరస్తులు రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్



2లో..

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 51



# తడిలేక తల్లడిల్లుతున్న వరి



**ట్రాన్స్‌ఫార్మర్ కోసం వారం రోజులుగా రైతుల పడిగాపులు**

**పట్టించుకోని విద్యుత్ ఏఈ, లైన్‌మెన్‌లు**


**పంటలు ఎండిపోతే విద్యుత్ అధికారులదే బాధ్యత అంటున్న రైతులు**

నెల్లికుదురు, మార్చి 26, ప్రభాతవార్త

ఇటీవల అడపా, దడపా విద్యుత్ కోతలు పెట్టిన ప్రభుత్వం నెల రోజులుగా ఏలాంటి విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్న నాణ్యమైన విద్యుత్ వ్యవసాయ బావులకు సజావుగానే ఇస్తుంది. దీనితో రైతులు వారివారి పంటలకు విద్యుత్ మోటర్ల ద్వార నీటితో పంటలను రక్షించుకుంటున్నారు. కానీ మండల కేంద్రంలో ఉన్నటువంటి విద్యుత్ మండల విద్యుత్ అధికారి ఏఈ సిందూ మాత్రం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని, ఏఈ ఆదేశాలు జారీ చేసినా సంబదిత లైన్‌మెన్‌లు పట్టించుకోకుండా రైతుల పంటలు దెబ్బతినే విదంగా ప్రవర్తిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపిస్తున్నారు.



2 లో..



2 లో..

## మినీ బ్యాంకులుగా..

# రేషన్ దుకాణాలు

**ప్రజలకు మరింత ఉపయోగకరంగా మారనున్న చౌకధరల దుకాణాలు**

**ఇంటిపన్ను, విద్యుత్ బిల్లుల చెల్లింపునకు అవకాశం**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: కమీషన్ డబ్బులు సకాలంలో రావు.. ఇచ్చేవి సరిపోవడం లేదు.. కనీస వేతనాలు చెల్లించాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలి.. ఇలాంటి డిమాండ్లతో రేషన్ డీలర్లు తరచూ ఆందోళనలు చేపడుతూనే ఉంటారు. వీటికి పూర్తిస్థాయిలో కాకపోయినా ఎంతోకొంత ఆదాయమార్గం చూపేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగానే రేషన్ దుకాణాలను మినీ బ్యాంకులుగా మార్చాలని నిర్ణయించారు. ఆదిశగా కసరత్తు మొదలు పెట్టారు. బియ్యం, కిరోసిన్, సరుకుల పంపిణీకి పరిమితమైన రేషన్ దుకాణాల్లో మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలకంగా వ్యవహరిస్తున్న డీలర్ల సాదకబాధకాలు గుర్తించిన ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.

ములుగు

ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికి గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ కాన ఫరెన్స్ హాలులో శనివారం దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం జిల్లా స్థాయి జాతీయ పంచాయతీల అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో జరిగింది.

### గ్రామాల అభివృద్ధి కోసం

## సర్పంచులు, కార్యదర్శులు కృషి చేయాలి



16లో..

## సీఆర్పీఎఫ్ ఏ/39 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్



16లో..


మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఆర్పీఎఫ్ సిబ్బంది

ఆరు నెలలకి ఒకసారి సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహణ

వైద్య శిబిరం, యువతకి ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమం

ముఖ్యఅతిధులుగా జిల్లా పోలీస్ అధికారులు

## మైలారం గ్రామానికి పెద్దమ్మ గుడి, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు



16లో..

రాయపర్తి, మార్చి 26, ప్రభాతవార్త: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆదివారం హన్మకొండలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామానికి పెద్దమ్మ గుడి ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిధులు మంజూరు చేయాలని కోరారు.

# తడిలేక తల్లడిల్లుతున్న వరి

(మొదటి పేజీ తరువాయి..)

గత వారం రోజుల క్రితం బ్రాహ్మణ కొత్తపెల్లి ఫీడర్ ఎస్ఎస్ నెంబర్ 111, త్రిఫేజ్ 63 కిలోవాట్ల విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ కాలిపోవడంతో విద్యుత్ అధికారులకు తెలిపినా ఫలితం లేదని పట్టించుకున్నా వారు లేరని రైతులు మద్ది సత్తయ్య, పులి సాంబయ్య, బొమ్మరాతి వెంకన్న, ఆకుల సాంబయ్య, ఆకుల రమేష్, ఆకుల యాకయ్యలు ఆరోపిస్తూ విద్యుత్ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్సు ఫార్మర్ సమస్యను గురించి విద్యుత్ సబ్‌స్టేషన్ వెళ్తే సంబంధిత అధికారి సబ్ ఇంజనీర్ మీరు బైటికి వెళ్ళండని సమస్యను కూడ చెప్పనీవడం లేదని తక్షణమే విద్యుత్ అధికారిపై చర్యతీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ అధికారుల చుట్టు తిరిగి విసిగిపోయాం : మద్ది సత్తయ్య నెల్లికుదురు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని, విద్యుత్ అధికారులకు అందరికి, చివరకు విద్యుత్ డిఈకి కూడ చెప్పాం కానీ పట్టించుకున్న అధికారులు కనపడటం లేదు. మా పంటలు ఎండిపోతున్నా. ఆకాల వర్షంతో మొక్కజొన్న పంట నష్టం పోయాం. ఇప్పుడు విద్యుత్ అధికారుల కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో మరో ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వకపోవడంతో వరిపొలాలు ఎండిఎపోతున్నాయి. ఏమి చేయాలో అర్థం కావడం లేదు. రైతులను పంటలను నష్టపరచుస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుని, వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ అందచేసి పంటలను ఆదుకోవాలి.

## వారం రోజులుగా ట్రాన్సుఫార్మర్‌కోసం తిప్పుతున్నారు : రైతు పులి సాంబయ్య నెల్లికుదురు

ట్రాన్సుపార్మర్ కాలిపోయిందని వారం రోజులుగా చెప్పున్న ఏఈ కానీ ఎవ్వరు కానీ ఏమి సమాదానం ఇవ్వడం లేదని, ఇప్పుడోస్తుంది, అప్పుడోస్తుందటూ కాలయాపన చేస్తున్నారన్నారు. వారం రోజులుగా వరికి,మొక్క జోన్న తదితర వంటలకు నీటి పారక లేక ఎండిపోతున్నాయన్నారు. మమ్మల్నీ ఈఏ కన్న ఎక్కువగా లైన్‌మెన్ చలమయ్య విద్యుత్ సమస్యల గురించి చెప్పినా పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు స్పందించి తక్షనమే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఇచ్చి పంటలను కాపాడాలి



# మినీ బ్యాంకులుగా రేషన్ దుకాణాలు

(మొదటి పేజీ తరువాయి..)

## రేషన్ దుకాణాల్లో పౌరసేవలు..

తపాల శాఖ వారి ఐపిపిబి(ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు) సహకారంతో రేషన్ దుకాణాల్లో పౌర సేవలను విస్తరించాలని నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో మినహాయిస్తే..బ్యాంకింగ్ సేవలు అంతగా అందుబాటులో లేని గ్రామీణ ప్రాంతాల్లో ఇది ఉపయోగపడుతుంది. వినియోగదారులు తమ విద్యుత్తు, నల్ల, ఫోన్ తదితర బిల్లులను ఇక్కడ్నుంటే చెల్లించవచ్చు. నగదు, డిజిటల్ లావాదేవీలు కొనసాగించవచ్చు. దీనివల్ల ప్రజలకు బ్యాంకింగ్, డిజిటల్ సేవలు మరింత సులభంగా, సౌకర్యవంతంగా మారతాయి. 0–10 సంవత్సరాల్లోపు వారికి ఇక్కడ నుంచే ఆధార్‌కార్డు జారీ చేయొచ్చు. ఉపాధిహామీ కూలీ డబ్బులు, ఆసరా పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉంటుంది.

## ఐపిపిబి యాప్ ద్వారా...

రేషన్ డీలర్ల చరవాణిలో స్మార్ట్‌ఫోన్‌లో ఐపిపిబి యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తారు. ప్రత్యేకంగా డిజిటల్ ఖాతా తెరవాలి. దీనిద్వారా రూ.10వేల వరకు నగదు, డిజిటల్ లావాదేవీలు నిర్వహించొచ్చు. స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన ఉన్నవారికే ఇందులో అవకాశం కల్పించనున్నారు. ఇందుకోసం మండలాల వారీగా డీలర్లు ముందస్తు అవగాహన కల్పిస్తారు. ఆపై ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈనెల 31వ తేదీలోపు దరఖాస్తులు పరిశీలించి, అనుమతి పొందిన వారికి ఎలాంటి డిపాజిట్ లేకుండానే ప్రతినిధిగా నియమించనున్నారు. ఆతర్వాత వచ్చేవారికి రూ.5వేలు డిపాజిట్‌గా స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. వీరిని బ్యాంకుమిత్రగా పేర్కొనే అవకాశముంది.

## డీలర్లకు కమిషన్ విధానంలో అదనపు ఆదాయం..

లావాదేవీలు విస్తరిస్తే తదనుగుణంగా డీలర్లకు కమిషన్ విధానంలో అదనపు ఆదాయం సమకూరనుంది. ప్రతి లావాదేవీకి రూ.4చొప్పున, నెలలో రూ.5లక్షలు దాటితే మరో రూ.11చొప్పున చెల్లించనున్నారు. ప్రతి నెలా పక్షం రోజులపాటు రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుంది. ఆతర్వాత డీలర్లు ఖాళీగానే ఉంటారు. ఈ సమయాన్ని డిజిటల్ లావాదేవీలకు వినియోగించడం వల్ల సమయం కలిసొస్తుంది. ఆదాయమూ సమకూరుతుంది. మారుమూల ప్రాంతాలు, గ్రామాల్లో ఉన్నవారు బ్యాంకింగ్ సేవల కోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరమూ ఉండదు.

## మొదలైన దరఖాస్తుల ప్రక్రియ..

ఆసక్తి ఉన్న డీలర్లు తమ ఆధార్, పాన్‌కార్డు, నివాసం, ఆదాయ ధృవపత్రాలతోపాటు ఎలాంటి నేరచరిత్ర లేదని రూఢీ చేసేలా పోలీస్‌శాఖ నుంచి ఎన్‌ఓసి పొందాలి. వీటన్నింటి ఆధారంగా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించాలి. వాటిని పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు అనుమతి జారీచేస్తారు.

# పరవశింప చేసే పర్ణశాల





-భద్రాచలం మాదిరిగానే శ్రీసీతారాముల కళ్యాణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భారతదేశంలో దక్షిణ అయోధ్యగా పిలువబడుతున్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధంగా ఉన్న దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రం భక్తులను పరవశింపజేసే క్షేత్రంగా పేరుగాంచింది. భద్రాచలానికి 35 కిలోమీటర్ల దూరంలో దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి నిత్యం అనేకమంది యాత్రికులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని వెళ్తుంటారు. శ్రీరాముడు తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి వనవాసానికి వెళ్ళిన సమయంలో వనవాసం చివరి రెండున్నర సంవత్సరాలు పర్ణశాల ప్రాంతంలో గడిపినట్లు గత పురాణాలు చెపుతున్నాయి. శ్రీరామచంద్రుడు వనవాస సమయంలో తన చివరి మూడు సంవత్సరాలు వనవాస కాలం గడిపేందుకు సరైన ప్రదేశాన్ని ఎంపిక చేసి తెలప వలసిందిగా అగస్త్యమునిని అర్థించాడు. అప్పుడు అగస్త్యముని శ్రీరామచంద్రుడితో చెపుతూ గౌతమీ నదికి ఉత్తరాన వెళ్తూ ఐదు మర్రి చెట్లు కలిసి ఉన్న ప్రాంతా న్ని ఎంపిక చేసుకుని ఆ ప్రాంతంలో వనవాసాన్ని పూర్తి చేయాల్సిందిగా తెలుపగా శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడై పవిత్ర గోదావరి నదీ తీరం వెంట వెళ్ళి పర్ణశాల వద్ద ఐదు మర్రిచెట్లు కలిసి ఉన్న ప్రాంతాన్ని గుర్తించాడు. ఆ ప్రాంతం అంతా దట్టమైన అడవితో కూడుకుని ఉంది. శ్రీరాముడు తమ్ముడిని ఆజ్ఞాపించి ఈ మర్రిచెట్లలో ఉన్న ప్రాంతంలో నివాసం ఉండుటకు కుటీరం ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశిస్తాడు. దీంతో లక్ష్మణ స్వామి అడవిలో ఉన్న వెదురు బొంగులతో కుటీరాన్ని నిర్మిస్తాడు. అప్పటి నుండి అది పంచవటి కుటీరంగా పేరుగాంచింది.

## -పురాణ ఘట్టాల ఆనవాళ్ళు ...

పురాణాలలో చెపుతున్న విధంగా శ్రీసీతారామచంద్రస్వామి వారు వనవాస సమయంలో పర్ణశాలలో సంచరించినట్లు చారిత్రక ఆనవాళ్ళు ఎన్నో భక్తులకు దర్శనమిస్తుంటాయి. పర్ణశాలలో సీతవాగు వద్ద సీతమ్మ వారి నారచీరల ప్రదేశం సీతవాగు, వాగులోని పసుపు, కుంకుమ రాళ్ళు, శ్రీరాముని రాతి సింహాసనం, సీతమ్మ వారి నారచీరలు ఆరబెట్టే రాత్రిపై ఉన్న ఆనవాళ్ళు, సీతారాములు ఆడుకుంటున్న వామన గుంటలు, శ్రీరామచంద్రులు ఆజానభాహుడు అని తెలిపే విధంగా శ్రీరామచంద్రుడు కూర్చున్న రాత్రి సింహాసనం, సూర్పనక సంచరించిన ప్రాంతం ఇలా చెప్పుకుంటూ పోతే పురాణాలలో చెప్పిన విధంగా ఎన్నో చారిత్రక ఆనవాళ్ళు పర్ణశాలలో భక్తులకు దర్శనమిస్తుంటాయి.

## -సీతవాగు ప్రత్యేక

పర్ణశాల పుణ్యక్షేత్రంలో సీతవాగుకు ఒక ప్రత్యేక ఉంది. సీతమ్మవారు శ్రీరామచంద్రుడిని వేడుకుంటూ తనకు ప్రత్యేక స్థానం ఆచరించే వీలుగా ఒక ప్రదేశాన్ని చూడాలని, అక్కడ నీటి సౌకర్యం కల్పించాలని శ్రీరామచంద్రుడికి వేడుకోగా ఈ విషయాన్ని తమ్ముడైన లక్ష్మణస్వామికి తెలుపగా లక్ష్మణుడు పర్ణశాల సమీపంలోని తూర్పుభాగాన ఒక గుట్టకు భాణాన్ని సంధిస్తాడు. ఆ బాణం గుట్టకు తగలగా ఆ గుట్టలోని రంధ్రం ఏర్పడి నీటి ప్రవాహం బయటకు వస్తూ ఆ ప్రవాహం పర్ణశాల మీదుగా వెళ్తుంటాయి. ఆ వాగునే సీతవాగు అని అంటుంటారు. ఈ సీతవాగులో సంవత్సరం పొడుగునా నీరు ప్రవహిస్తుంది. సీతమ్మవారు ఆ సీతవాగులో స్నానం చేసి సమీపంలోని రాతిపై నారచీరలను ఆరబెట్టుకునేది. ఆ నారచీరలు ఆరబెట్టిన సమయంలో నారచీరల యొక్క ఆనవాళ్ళు, అచ్చులు నేటికి రాతిబండపై దర్శనమిస్తుంటాయి. అలాగే ఆ సీతవాగులోని పసుపు, కుంకుమ రాళ్ళు కూడా లభ్యమవ్వడం ఆ సీతవాగు ప్రత్యేకత. ఇలా ఎన్నో చారిత్రాత్మక ఆనవాళ్ళను పర్ణశాలకు వచ్చే భక్తులు తిలకించి పరశించిపోతుంటారు.

ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున భద్రాచలం పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణాన్ని ఏ ముహూర్తాన నిర్వహిస్తారో .. అదే ముహూర్తానికి పర్ణశాలలో కూడా శ్రీసీతారాములచంద్రస్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 30వ తేదీన శ్రీరామనవమి రోజున శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నిర్వహించేందుకు దేవాలయ అధికారులు, మండల ఉన్నతాధికారులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా సమీప ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి కూడా భద్రాచలం వచ్చే భక్తులు పర్ణశాలను సందర్శించి స్వామి వారిని దర్శించుకుంటుంటారు. అలాగే పర్ణశాలలోని దేవాలయ సమయంలో గోదావరి నదీ తీరం వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి బోట్ షికారు కూడా చేస్తూ ఆ వాతావరణంలో ఆహ్లాదకరంగా పర్ణశాలలో గడిపి తిరిగి తమ గమ్యస్థానాలకు వెళ్తుంటారు.



# ఆద్యంతం.. రామమయం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేలాది సంఖ్యలో భక్తులు శ్రీస్వామి వారిని దర్శం చుకున్నారు. భక్తులు దరూ జై శ్రీరాం .. జై జై శ్రీరాం అంటూ నామజపం చేశారు. దీంతో దేవస్థాన పరిసర ప్రాంతమంతా రామ నామంతో మారుమ్రోగింది. అనేకమంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అదేవిధంగా అంతరాలయ అర్చన, సువర్ణపుష్ప అష్టోత్తర శతనా మార్చన (మూలవరులకు), శ్రీస్వామి వారి అంతరాలయ అభిషేకం, దేవస్థానం ఆవరణం లోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీరామరక్షాపూజ పూజా కార్యక్రమాలను నిర్వ హించారు. అదేవిధంగా దేవస్థానం ఆవరణంలోని అనుబంధ ఆలయాలైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని,భద్రమహర్షి సన్నిధిని తిలకించారు.

## వైభవోపేతంగా జరిగిన శ్రీరామయణ మహాక్రతువు

భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఈనెల 31న జరగనున్న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక వేడుక ఆదివారం 12కుండడములతో శ్రీ రామాయణ మహాకృతువును 118 మంది రుత్వి కులు నాలుగవరోజు వైభవోపేతంగా (నిర్వహించారు. ముందుగా ఉదయం 7 గంటలకు తిరువారాధన, సేవాకాలం, తీర్ధ గోష్ఠి, 8,30 గంటలకు శ్రీరామయణ మహ క్రతువు, చతుర్వేదహవనములు, శ్రీ రామయణ హవనము, శ్రీ రామ షడక్షరీ, నారాయణ అష్టాక్షరీ మంత్ర హోమములు, 11 గంటలకు సంక్షేప రామాయణ సామూహిక పారా యణము, 11.30 గంటలకు నిత్య పూర్ణాహుతి, పురోడాశ, ప్రసాద వినియోగం నిర్వహించబడునని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5.30 నిమిషాలకు శ్రీ విష్ణు సహస్రనామస్తోత్ర సామూహిక పారాయణము 6 గంటలు శ్రీ రామయణ మహాక్ర తుహో మములు, రాత్రి 7 గంటలకు వేదిక వద్ద శ్రీరామయణ ప్రవచనము, రాత్రి 8 గంటలకు నిత్య పూర్ణాహుతి, ఆవధారయల, ప్రసాద వినియోగము నిర్వహించారు. దేవస్థానం లోని ఇష్టియాగశాల వద్ద శ్రీరామాయణ మహా క్రతువులో అంతర్భాగముగా ఆదివారం ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు శ్రీసుదర్శనేష్టి యాగం వైభ వోపేతంగా నిర్వహించారు. ఈ యాగంలో పాల్గొనుట వలన అభయ ప్రాప్తికై, సకల భీష్టసిద్ది కలుగుతుందని వేద పండితుల తెలియజేశారు. అదేవిధంగా సాయంత్రం స్వామి వారికి అంకురారోపణ కార్యక్రమం నిర్వహించి కల్పవృక్షవాహనసేవ వాహనంపై తిరువీధి సేవ నిర్వహించారు.

# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా నరెంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**రాహుల్ గాంధీ అరెస్టు అక్రమం**

**కాంగ్రేస్ మండల అధ్యక్షులు సూర్యనారాయణ**

**ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి**

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి**

**వెంకటాపూర్, మార్చి 26, ప్రభాతవార్త :**
రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్లపాడు క్రాస్ వద్ద కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం నరెంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్దం చేశారు. టీపీసీసీ సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చెన్నోజు సూర్యనారాయణ, మల్లాడి రాంరెడ్డి, బైరెడ్డి భగవాన్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక రాహుల్ గాంధీని అరెస్టు చేయడం అక్రమమని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజలందరి కష్టాలను తెలుసుకుంటూ ప్రజలకు దగ్గరయి ఎనలేని కీర్తిని గడించి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఒక దేశ ప్రధానిగా ఉంటూ అదాని, అంబానీలతో లాలూచి స్నేహం చేస్తూ, దేశ సంపదను గుజరాతీలకు దోచిపెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాడని వారు విమర్శించారు. నరేంద్రమోడీని ప్రశ్నించిన రాహుల్ గాంధీకి సమాధానం చెప్పలేక అక్రమ అరెస్టు చేయడం దారుణమని వారు తెలిపారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకను అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని హేళన చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ దేశంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని, ప్రశ్నించడం రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కు అన్ని వారు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీని రాహుల్ గాంధీ అధికారంలోకి తెస్తారనే ఉద్దేశ్యంతో పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి, వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేకుండా భాజాపా సర్కారు కుట్ర చేస్తుందని వారు తెలిపారు. ప్రజల కోసం పాటుపడే రాహుల్ గాంధీని వెంటనే విడుదల చేయకపోతే ఢిల్లీ పార్లమెంట్ గోడలు బద్దలు కొట్టడానికి సిద్దమని, ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ భాజాపాకు తగిన బుద్ది చెబుతామని సూర్యనారాయణ, రాంరెడ్డి, భగవాన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార క్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, ఎసీ సెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మైన ప్రభాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు సాంబయ్య, కిసాన్ కాంగ్రేస్ అధ్యక్షుడు కాసిడి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ. జాకీర్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు దొంతరవేని కుమార్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి రవి, సర్పంచ్ పాముకుంట్ల భద్రయ్య, యూత్ కాంగ్రేస్ జిల్లా అధికార ప్రతినిధి మారం సుమన్ రెడ్డి, సీనియర్ కాంగ్రేస్ నాయకులు మిల్కూరి ఐలయ్య, చక్రపు శ్రీనివాస్, కొంపెల్లి రాజిరెడ్డి, ఎండీ. రహీమొద్దీన్, గంద్ర బాబురావు, ఎండీ. కబీర్, భద్రయ్య, కారం సతీష్, పోలాల ప్రభాకర్ రెడ్డి, దూలం సంపత్, పీఏసీఎస్ డైరెక్టర్లు నక్క సదయ్య, పోల్సాని భీం రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్, బోయిని సుధాకర్, కొండ తిరుపతి, జనగాం నాగరాజు, సరసాని రవీందర్ రెడ్డి, మండల ఓంకార్, అంగజాల వెంకటస్వామి, ధరంసోత్ గోవింద్ నాయక్, వార్డు సభ్యులు కాంతాల రాజిరెడ్డి, నాయకులు అన్న రవి, మడిపోజు మల్లయ్య, జాడి సాదలి, డ్యాగల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉరి వేసుకొని ఆత్మహత్య



**కేసముద్రం, మార్చి 26, ప్రభాతవార్త**
మండలంలోని కా ట్రపల్లి గ్రామంలో ఆదివారం గుడ్ల వెంకన్న (53) అనే రైతు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. అతని మానసిక స్థితి సరిగా లేక చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

### విద్యుద్ఘాతంతో ఒకరు మృతి



**కేసముద్రం, మార్చి 26, ప్రభాతవార్త**
మండలంలోని బేరువాడ గ్రామంలో జూకంటి గట్టుమల్లు (51) అనే రైతు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. ఎస్ఐ తిరుపతి తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం ఉదయం గట్టుమల్లు తన పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. మోటరు పని చేయకపోవడంతో దానిని పరిశీలిస్తున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురై మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని కుమారుడు రాజాకృష్ణ ఇచ ఇచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పంటల సర్వేకు సహకరించాలి



**చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త**
పంటల నష్టం సర్వేకు రైతులు, ప్రజాప్రతినిదులు సహకరించాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల భారీ వర్షంతో మండలంలో మొక్కజొన్న వరి, మిరప తోటలు దెబ్బతిని రైతులు నష్టపోయారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి పంటలు పరిశీలించి ఒక్కో ఎకరానికి రూపాయలు పదివేలు ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై కృష్ణారెడ్డి మాట్లాడుతూ పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. సంబందిత వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసేందుకు గ్రామాల్లోకి వస్తున్నారన్నారు. ఇందుకు రైతులు, ప్రజాప్రతినిధులు తమవంతు సహకారం అందివ్వాలన్నారు. పంటలు కోల్పోయిన రైతులు ఆందోలన చెందకూడదన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

## మహిళా మోర్చా ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త**
పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మహిళా మోర్చా ప్రవాస్ యోజన కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు నకినబోయిన అమల అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి రేవూరి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కేరళ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రానున్న సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జర్పంచ్ చిలువేరు రజిని భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి ఉమాదేవి, రూరల్ మహిళా అధ్యక్షులు నూనె నిరోషా, సీనియర్ నాయాకులు జూలూరి శివాలని, పట్టణ ప్రధాన కార్యదర్శి పుట్ట కవిత, శక్తి కేంద్రం ఇంచార్జి చింత విజయ రాణి, పోతురాజు ఎల్లమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నర్సంపేట కన్వీనర్ వడ్డెపెల్లి నరసింహారావు, నర్సంపేట మండల అధ్యక్షులు బాల్నె జగన్ తదితరులు పాల్గొన్నారు.

## శోభకృత్ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నల్లబెల్లి, మార్చి 26, ప్రభాతవార్త**
శోభకృత్ నామ సంవత్సర పంచాంగాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. నల్లబెల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర గుడిలో వేద పండితులచే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి వాసవిక్లబ్ అధ్యక్షులు, గుడి స్థల దాత ధర్మకర్త తాటిపెల్లి వంశస్తులు తాటిపెల్లి రవీందర్, ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు గందె శ్రీనివాస్‌గుప్తా, నల్లబెల్లి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్, మురికి మనోహర్, నల్లబెల్లి సర్పంచ్ రాజారాం, గ్రామా అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగెల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ లతా నాగేశ్వరరావు బొడిగె సమ్మయ్య, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జయముఖిలో ఐఈఈఈ వెబ్‌ఐస్ ప్రారంభం



**చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త**
స్థానిక ముగ్ధుంపురంలోని జయ ముఖి ఇంజనీరింగ్ కళాశా లలో ఐఈఈఈ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా ఐఈఈఈ ఎస్‌బీలను కలిగి ఉన్న సంస్థలను ప్రోత్సహించేందుకు గాను వెబ్‌సైట్ ఆమోదం పొందగా కళాశాలలో డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.వాహిణిదేవి వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అనంతరం వెబ్‌సైట్ యొక్క ప్రాధాన్యత ఉపయోగాలపై చర్చించారు. ఇలాంటి వెబ్‌సైట్ అందుబాటులోకి రావడం ఎంతో గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం మరిన్ని వెబ్‌సైట్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధికారులు ట్రెజరర్ డి.శంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.వి.జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరావు, అకాడమిక్ డీన్ ఎండి. హమీద్‌పాషా, రజిని కుమార్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి చేయూత



**చెన్నారావుపేట, మార్చి 26, ప్రభాతవార్త**
మండల కేంద్రం చెన్నారావుపేటలో మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు తమవంతు సహాయం అందించారు. గ్రామానికి చెందిన బొజ్జ నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందారు. కాగా అతని కుమారులు బొజ్జ విజయ్‌తో పాటు 1995-96లో పదో తరగతి పూర్తి చేసిన మిత్రులు కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. తమవంతు సహాయంగా రూపాయలు 20600 మిత్రుడి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కుండె కుమారస్వామి, బొంత రవీందర్, గుర్రం నరేందర్, గుర్రం మహేందర్, సోనబోయిన నవీన్, వరంగంటి సంతోష్, ముదురు రమేష్, కోరె రమేష్, రాంగోపాల్, వీరభద్రయ్య, రాజేంద్రప్రసాద్, గోపాల్, కర్ణాకర్, సంకటి రాజేంద్రప్రసాద్, మర్రి రాజు,నన్నెబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణచైతన్య ఆధ్వర్యంలో..**
బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కృష్ణచైతన్య ఆధ్వర్యంలో బాదిత కుటుంబానికి అండగా నిలిచారు. తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని కృష్ణచైతన్య సహకారంతో స్థానిక వార్డు సభ్యులు గొడిశాల సురేందర్‌గౌడ్, నారాయణరెడ్డి, ప్రసాద్, రమేష్‌లు వారికి అందించారు.

## నూతన షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ట్రస్ట్ చైర్మన్ నాగరమేష్

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండలం రాజుపేట పాత కెనరా బ్యాంక్ పక్కన నూతన లక్ష్మి ఆటోమొబైల్స్ ఎలక్ట్రికల్స్ అండ్ ఐరన్ హార్డ్వేర్ షాప్‌ను ఆదివారం శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నూతన షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్‌ని యజమాని సిహెచ్.శ్రీను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు రూ.30లక్షల విలువగల నూతన ముత్తంగి కవచాలు బహూకరణ

*భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రతి సోమవారం అలంకరించే ముత్తంగి అలంకారం నిమిత్తం హైద్రాబాద్‌కు చెందిన సంతోష్‌రెడ్డి దంపతులు ఆదివారం రూ.30లక్షల విలువ గల నూతన ముత్తంగి కవచాలను బహూకరించారు. ఆదివారం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన ఈయన దర్శనాంతరం యాగశాల వద్ద దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవీకి అందజేశారు.

## బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

*మణుగూరు రూరల్,మార్చి 26 ప్రభాతవార్త:*




ఉమ్మడి ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలో రేణుక చౌదరి అధ్యక్షతన హాత్ సె హాత్ జోడో యాత్ర సందర్భంగా నిర్వహించనున్న బహిరంగసభకు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో బస్సులలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురిజాల గోపి జెండా ఊపి ప్రారంభించారు.

## నిత్యవసరాలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 26:*



మణుగూరు మండలం రామానుజవరం గ్రామానికి చెందిన వసంతమ్మ, రోశమ్మ అనే వృద్దులకు ఆదివారం వీఫర్ యూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేదలకు, వృద్దులకు సహాయం అందించేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు, ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 26:*



మణుగూరు పట్టణంలోని పీకే-1 ఇంక్లైన్ సెంటర్‌కు చెందిన నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి కుటుంబ సభ్యులకు ఆదివారం 2020-2022 ఇంటర్మీడియట్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.11 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి, రమేష్, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు

### -మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 26:*

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు, గాలిదుమారాలతో నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మండలంలో అకాల వర్షంతో కల్లాల్లో తడిసిన మర్చి, గాలి దుమారానికి మామిడి తోటల్లో రాలిన కాయలు, పూతను పరిశీలించామని ఎంతో మంది రైతులు నష్టపోయారని అన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాల్లో పర్యటించి పంట నష్టపోయిన బాధిత రైతులు, కౌలు రైతులను ప్రభుత్వ పరంగా వారికి ఇచ్చే సహాయ, పునరావస చర్యలను త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించిచారని అన్నారు. మళ్లీ రైతులు పుంజుకుని వ్యవసాయం చేసుకునేలా అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని చెప్పడం జరిగిందని ఇప్పటికే మండలంలో సెక్టార్ల వారీగా పంట నష్టపోయిన రైతుల వివరాలు అధికారులు సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు.



# వెంకటాపురంలో 141బెటాలియన్ సివిక్ యాక్షన్

*అశ్వాపురం,మార్చి26,ప్రభాతవార్త.*

భద్రాచలంలోని 141సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ మరియు అశ్వాపురం పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వెంకటాపురం పంచాయతీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 250మంది రోగులకు బెటాలియన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ కల్పన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం యువకులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు క్రీడాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ ధార్ మాట్లాడుతూ ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తినపుడు ప్రారంభ దశలోనే నివారించుకునేందుకు కృషి చేయాలని, ఆరోగ్యం విద్యపట్ల శ్రద్ధ వహించాలని, యువత క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకోవాలని, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడేవారికి ఆశ్రయం కల్పించకుండా పోలీసులకు సహకరించాలని తెలిపారు. మండలంలో మూడుసార్లు నిర్వహించిన సివిక్ యాక్షన్‌కు సహకరించిన సీఐ చెన్నూరి శ్రీనివాస్, ఎస్సైలు సముద్రాల జితేందర్, సురేష్‌ను అభినందించారు. వెంకటాపురం సర్పంచ్ మడకం సాధు, తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత, మాజీ ఎంపీటీసీ బొర్రా శ్రీను, బెటాలియన్ సెకండ్ కమాండెంట్ కమల్‌వీర్ యాదవ్, అసిస్టెంట్ కమాండెంట్ హేమంత్‌కుమార్ శర్మ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.




# శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యశిబిరానికి అనూహ్యస్పందన



*అశ్వాపురం,మార్చి26,ప్రభాతవార్త.*

భద్రాచలం శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం అశ్వాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి ఏజెన్సీ గ్రామాలలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలనుండి అనూహ్యస్పందన లభించింది. శిబిరాన్ని ఎంపీపీ ముత్తినేని సుజాత, జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం సమక్షంలో సీఐ చెన్నూరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని పేదప్రజలకు చేయూత నిచ్చేందుకు వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసి వైద్యపరీక్షలతోపాటు ఉచితంగా మందులు పంపిణీచేయడం అభినందనీయమన్నారు. ప్రముఖ వైద్యులు అక్కినేని లోకేష్, సూరపనేని శ్రీకాంతి 400మంది రోగులకు పలురకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతవాసులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు భద్రాచలంలో హాస్పిటల్ ప్రారంభించామని, వైద్యశిబిరం విజయవంతానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఉపసర్పంచ్ చందూలాల్, శ్రీ శివకామేశ్వరి ట్రేడర్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, దిశకమిటి చైర్మన్ అన్నపూర్ణ, బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, ఎస్సై సముద్రాల జితేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, హాస్పిటల్ మేనేజర్ కొప్పుల మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

*అశ్వాపురం,మార్చి26,ప్రభాతవార్త.*

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బాధితులకు ఇండ్లవద్దనే అందజేశారు. జగ్గారంలో వి గౌతమీకి 22500రూపాయలు, తురుముల గూడెంలో తేజావత్ నరేష్‌కు 11500, అణుశక్తినగర్‌లో నంగ్రు రూపావతికి 60వేలు, ఎలకలగూడెంలో కె కమలమ్మకు 21500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు, ఎలకలగూడెం సర్పంచ్ కలేటి నర్సింహారావు, తురుములగూడెం సర్పంచ్ ఇస్లావత్ కమల, ఈదర సత్యనారాయణ, సూదిరెడ్డి గోపాల కృష్ణారెడ్డి, చిలకా వెంకటరామయ్య, చుంచు రామ్మూర్తి, లంకెల రమేష్, ఎస్‌కే నయీమ్, ఎం.డి జావెద్, ఎం.డి జిలాని తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**-బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో**

**ఎమ్మెల్యే ఆరూరి**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరాలించాలని నాయకులకు, కార్యకర్తలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని నియోజకవర్గ పరిధిలోని 56వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తి ఆపలేదని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజల మధ్యలో చర్చకు తీసుకురావాలని అలాగే సీబీఐ, ఈడీ, ఐటీలను కేంద్రం తన స్వార్థ రాజకీయాల కోసం ఎలా వాడుకుంటున్నదో ప్రజలకు వివరించాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం అని పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ ప్రెసిడెంట్ రుద్రోజు మణీంద్రనాథ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై అనర్హత వేటును ఖండించిన నాయిని



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్ సభ సభ్యత్వంపై అనర్హత వేటును నిరసిస్తూ గాంధీభవన్, హైదరాబాద్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిరసన దీక్ష హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన దీక్షకు తరలి వెళ్లి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వాన్ని, అవినీతిని ఎవ్వరు ప్రశ్నించినా వారిపై, ప్రత్యక్షంగా, పరోక్షంగా దాడులు చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేసి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లడం బిజెపి నాయకులకు కంటగింపు అయిందని అన్నారు. లక్షల కోట్ల ప్రజా ధనాన్ని ఆదాని సంస్థలకు మోడి ఎలా దోచిపెట్టాడో రాహుల్‌గాంధీ ప్రజలకు వివరించారు. దీనిపై ప్రశ్నించినందుకే కేంద్ర పాలకులు ఆయనపై పగబట్టి లోక్ సభసభ్యత్వాన్ని రద్దు చేయించారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాహుల్‌గాంధీ చేస్తున్న పోరాటాన్ని యావత్తు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

# నియంతృత్వ ధోరణిని అవలంభిస్తున్న బిజేపి

**-టిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు**

**వెంకట సాయిలు**



రాయపర్తి, మార్చి 26, ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి నియంతృత్వ ధోరణి అవలంభిస్తుందని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఏర్పుల వెంకటసాయిలు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రశ్నించే గొంతును అనిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం సరికాదని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని, అవినీతిని ఎవ్వరు ప్రశ్నించినా వారిపై, ప్రత్యక్షంగా పరోక్షంగా దాడులు చేస్తున్నారు. రాహుల్‌గాంధీ వారు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేసి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లడం బిజెపి నాయకులు జీర్ణించుకోలేక పోయారని అన్నారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని అదాని సంస్థలకు మోడీ ఎలా దోచిపెట్టాడో రాహుల్‌గాంధీ ప్రజలకు వివరించారు. దీనిపై ప్రశించినందుకే కేంద్ర ప్రభుత్వం పాలకులు ఆయనపై పగబట్టి లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయు చారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాహుల్‌గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అన్నారు. జల్లె ప్రభు, ఎర్పుల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రఘునాథపల్లి, మార్చి26 ప్రభాతవార్త: మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991-92 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను ఆదివారంఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎక్కడ ఉన్నా ఊరును, కన్న తల్లిదండ్రులను మరవమని, పాఠశాల అభివృద్ధికోసం తమవంతు కృషిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని దీనిపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యనుపెంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# కేంద్ర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. ఆదివారం ఉచితంగా 63వ డివిజన్ పరిధిలో అయుష్మాన్ భారత్‌కార్డు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని మరింత అవగాహన పరచాలని ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రతి బిజెపి కార్యకర్త కృషి చేయాలన్నారు. బిజెపి నాయకులు గుంటి వీరప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడి పనులను పరిశీలించిన డీఈవో



రాయపర్తి, మార్చి 26, ప్రభాతవార్త: మండలంలోని కొత్తూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్మిస్తున్న మన ఊరు మనబడి పనులను ఆదివారం జిల్లా విద్యాధికారి వాసంతి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి ఎంఇవో నోముల రంగయ్య, ఏఈ మురళీకృష్ణ, సర్పంచ్ కందికట్ల స్వామి, ఎస్ఎంసీ చైర్మన్ వసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

రాయపర్తి, మార్చి 26, ప్రభాతవార్త: మండలంలోని గన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన చెట్టె సోమయ్య కుటుంబాన్ని ఆదివారం సోల్జర్ యూత్ అసోసియేషన్ నాయకులు పరామర్శించి 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సోల్జర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నందనబోయిన సాంబశివ, ఉపాధ్యక్షుడు నందనబోయిన ప్రభుదేవా, కార్యదర్శి యం.వంశీ, సలహాదారుడు నందనబోయిన ప్రవీణ్, సభ్యులు నందనబోయిన సోమరాజు, సాంబరాజు, బద్రి, మహేష్, మునిగాల శ్రీకాంత్, విక్కి తదితరులు పాల్గొన్నారు.



# విద్యాతోనే పిల్లలకు మంచి భవిష్యత్తు



**నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త**

విద్యనభ్యాసించడం ద్వారానే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఇందిరానగర్‌లో కాసుల రవికుమార్ ఏర్పాటు చేసిన లీడ్ చిల్డ్రన్ లైబ్రరీని మాజీ శాసన సభ్యులు దొంతి మాదవరెడ్డి సందర్శించారు. అనంతరం లైబ్రరీ ఏర్పాటు చేసిన కాసుల రవికుమార్ దంపతులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాటాడుతూ పేద, మధ్యతరగతి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అనేక రకాలైన పాఠ్యపుస్తకాలను, పోటీ పరీక్షల విద్యను అభ్యసించేందుకు కావలసిన వివిధ రకాలైన పుస్తకాలతో పాటు పురాణాలు కథలకు సంబంధించిన పుస్తకాలను ఏర్పాటు చేసి మంచి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్తు తరాలు బాగుపడుతాయని గొప్ప గొప్ప విద్యలు అభ్యసించిన వారు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి ప్రియ శిష్యుడైన కాసుల నరేంద్రచారి గత సంవత్సరం మృతి చెందడంతో వారికి నివాళ్లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్ మేరుగు వరలక్ష్మి, సాంబయ్య, మైనార్టీ సెల్ నాయకులు అయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

# నల్లబెల్లి మండల తహసీల్దార్‌కు రక్షణ కల్పించాలి



**నల్లబెల్లి, మార్చి 26, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల తహసీల్దార్ దూలం మంజులకు కొందరు వ్యక్తుల వల్ల ఇబ్బంది ఉన్నందున ప్రభుత్వం రక్షణ కల్పించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని మోకుదెబ్బ నియోజకవర్గ సమావేశం డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన ఆదివారం జరిగింది ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ మండల పరిధిలోని బిల్‌నాయక్‌తండాకు చెందిన కొందరు వ్యక్తులు పలుమార్లు నిబంధనలకు విరుద్ధంగా భూమి ధరణిలో రిజిస్ట్రేషన్ చేయాలని కోరడం జరిగిందన్నారు. రూల్స్ విరుద్ధంగా చేయాలని తహసీల్దార్ తెలపడంతో జీర్ణించుకోలేని సదరు వ్యక్తులు పెట్రోల్ తెచ్చుకొని ఒకసారి, క్రిమి సంహారక మందు డబ్బాతో బెదిరింపులు చేయడం జరిగిందన్నారు. మహిళా అధికారైనా తహసీల్దార్ తన కార్యాలయంలో విధులు ఆటంకం లేకుండా ప్రజలకు సేవలందించేలా జిల్లా కలెక్టర్ బెదిరింపులకు పాల్పడ్డ వారిపై విచారణ జరిపించాలని రమేష్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకుదెబ్బ జిల్లా నాయకులు సోల్తి సారయ్యగౌడ్, గంప రాజేశ్వర్‌గౌడ్, శీలం వీరన్న, ముంజ అశోక్, గంగాపురం రమేష్, వేముల సారయ్య, బోడిగె మనోహర్, మచ్చిక సదానందం, పుల్లూరి ఎల్లాగౌడ్, రాజుకుమార్‌గౌడ్, కృష్ణగౌడ్, రవిగౌడ్, చంద్రయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కొమురయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి




**నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహాత్మ జ్యోతి రావుపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవాలని గుంటి వీరప్రకాష్ అన్నారు. స్థానిక నర్సంపేట ఆంఅండ్‌బి గెస్ట్‌లో ఆదివారం దళిత ప్రజా సం ఘాల జేఏసీ కార్యక్రమం నిర్ణయించుకోవడం జరి గింది. సభ అధ్యక్షులుగా గుంటి వీరప్రకాష్, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ వ్యవహరించగా ముఖ్య అతిథిగా డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు దళి తరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జి కో కన్వీనర్ దళిత ప్రజా సంఘాల జేఏసీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఏప్రిల్ 12న మహాత్మజ్యోతిరావుపూలే ఏప్రిల్ 14న భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్స వాలను దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు



**దుగ్గొండి, మార్చి 26, ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావి వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులను ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారులకు హెల్మెట్, ఆర్సీ, ఇన్సురెన్స్ కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళితే ప్రమాదాలకు గురి అవుతారన్నారు. వయసు నిండని పిల్లలు వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నర్సంపేట వరంగల్‌కు వెళ్లే ద్విచక్ర వాహనాలను,ఆటోలను, జీపులను, లారీలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త**

పట్టణంలోని సిటిజన్ క్లబ్‌నందు జరిగిన మున్సిపాలిటి మాజీ చైర్మన్ టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మనవల్లు, మనవరాల్లు అయినటువంటి చి.ఇషాన్‌నారాయణగౌడ్, అరవ్‌నారాయణ గౌడ్‌ల పుట్టిన రోజు మహోత్సవానికి నిత్య ప్రవస్థికి నూతన వస్త్రాలంకరణ, శ్రీతస్ వశిష్టకు పంచ కట్టుట వేడుకలకు హాజరై పిల్లలన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## దోపిడి వర్గాలకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పిన కేంద్ర ర్త్రాష ప్రభుత్వాలు

### - పంటల బీమా పథకమును వెంటనే అమలు చేయాలి




**నర్సంపేట, మార్చి 26, ప్రభాతవార్త**

దేశ వ్యవసాయ రంగాన్ని దోపిడి చేసే పెట్టుబడుదారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్పగించి చేతులు దుపుకున్నాయని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య అన్నారు. ఆదివారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఐదవ మహాసభలు నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షులు ఆబర్ల రాజన్న అధ్యక్షత వహించారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మొదలగు వాటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అజమాయిషీ లేదని ఆయన అన్నారు. కేంద్రంలోడి మోడి ప్రభుత్వం రైతులు ఆదాయము రెట్టింపు చేసానని ప్రకటించి 8 సంవత్సరాలు అవుతున్నా రైతులు అప్పులు మాత్రమే రెట్టింపు అయ్యాయని ఆయన విమర్శించారు. దేశ రైతాంగం ప్రతి సంవత్సరం రెండు లక్షల 65 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్నదని ఆయన వివరించారు. ప్రతి సంవత్సరం 12వేలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించి నేటికి అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు రోజు బ్యాంక్ అధికారుల వేధింపులు ఎక్కువ అవుతున్నాయని ఇప్పటికైనా ఏకకాలంలో మొత్తం రుణాన్ని మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వడగండ్ల వానతో నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జక్కుల తిరుపతి, గట్టి కృష్ణ, బోగి సారంగపాణి, బొమ్మడి సాంబయ్య, నరిసింహారావులతో పాటు 80మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## పద్మశాలి నూతన గ్రామకమిటి ఎన్నిక



**దుగ్గొండి, మార్చి 26, ప్రభాతవార్త**

పద్మశాలి పరపతి సంఘం నూతన గ్రామ కమిటి అధ్యక్షుడిగా కొలిపాక భాస్కర్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం పద్మశాలి సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులు కందకట్ల మదన్మోహన్, కార్యదర్శి కొక్కుల రాజేందర్, కార్య వర్గ సభ్యులు కొక్కుల బిక్షపతి, కొలిపాక సతీష్, అక్కపెల్లి రాజు, కొక్కుల మొగిళి, కూచన రాజేందర్, కొలిపాక రమేష్, ఎంగాల శంకర్, గణకుడిగా దాసు నవీన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ రైతు పరపతి సంఘం కమిటీ ఎన్నిక



**ఖానాపురం, మార్చి 26, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో హనుమాన్ రైతు పరపతి సంఘం కమిటిని కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బందారపు శ్రీను, ఉపాధ్యక్షులుగా మాచర్ల నరేష్, కార్యదర్శిగా గోక వీరయ్య, కోశాధికారిగా పొద్దుటూరి వాసుదేవ్, ఆర్గనైజర్ మేర్గు రాజు, సహాయ కార్యదర్శిగా కత్తిబాబు, సలహా సంఘం కమిటీ సభ్యులుగా మాచర్ల కొమ్మాలు, కత్తి కుమారస్వామి, మిరాల సోమయ్య, పులి పెద్ద వీరయ్యలను ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు.

# గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు, కార్యదర్శులు కృషి చేయాలి

**అవార్డుల ప్రధానం నిరంతర ప్రక్రియ**

**కార్యదర్శులు విధిగా హెల్మెట్ ధరించాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య**

**ములుగు, మార్చి 26, ప్రభాతవార్త :**

గ్రామాల అభివృద్ధికి గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ కాన ఫరెన్స్ హాలులో శనివారం దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం జిలా ్ల స్థాయి జాతీయ పంచాయతీల అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ క్రిష్ణ ఆదిత్యతో పాటు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇలా త్రిపాఠి, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, బుర్ర రజిత సమ్మయ్యలు హాజరయ్యారు. ఈసందర్భంగా అవార్డులు వచ్చిన ఆయా గ్రామపంచాయతీల సర్పంచులను, కార ్యదర్శులను మెమొంటోలు ఇచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిలా ్లలోని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేస్తున్నారని తెలిపారు. కోవిడ్ సమయంలో జిల్లా అధికార యంత్రాంగం, పంచాయతీ రాజ్ సిబ్బంది, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ఎనలేని కృషి చేశారని ఆయన అన్నారు. జాతీయ పంచాయతీల అవార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు ప్రణాళికాబద ్ధంగా స్కూల బిల్డింగ్‌లు, సిసి రోడ్ల నిర్మాణం, నర్సరీలు, స్వచ్ఛభారత్, వైకుంఠధామాలు, క్లీన్ అండ్ గ్రీన్, బాల్యవివాహాల నిర్మూలన, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు వంటి అంశాలతో పల్లెలను ప్రగతి బాటలో నడిపించాలని అప్పుడే జిల్లా స్తాయి నుండి రాష్ట్రస్తాయికి జాతీయ స్థాయికి అవార్డులు పొందవచ్చునని ఆయన అన్నారు. మేడారం మహా జాతర నిర్వహణలో పంచాయతీ సిబ్బంది ప్రత్యేక అధికారులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో 9 అంశాలపై 27 అవార్డులు ప్రధానోత్సవం చేశారు. 27 మంది అవార్డులు పొందిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామ కార్యదర్శులు విధులకు వాహనాలపై వెళ్లేటప్పుడు తలకు హెల్మెట్



తప్పకుండా ధరించాలని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. గ్రామ సర్పంచులు, కార్యదర్శులు జానాభాను బట్టి నివేదికలు తయారుచేసి, చేసిన పనులకు డాక్యుమెంటరీ రూపంలో వీడియోలు, ఆడియోలు రూపొందించుకున్నట్లయితే వాటిని రాష్ట్రస్థాయికి, జాతీయ స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ పాయం రమణ, తల్లాడ పుష్పలత, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డిఆర్డీఓ నాగపద్మజ, మండల ప్రత్యేక అధికారులు డా. అప్పయ్య, భాగ్యలక్ష్మి, తుల రవి, డీఈఓ జి. పాణిని, డిపిఓ వెంకయ్య, డిఎల్‌పిఓ దేవరాజ్, ఎంపీటీసీలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహితుల ఆత్మీయ సమ్మేళనం

**గోవిందరావు పేట ప్రభాతవార్త:**

కులాంతర వివాహితుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మండలం లోని బుస్సాపుం గ్రామంలో ఆదివారం కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుల నిర్మూలన సంఘం గౌరవ అధ్యక్షులు గుత్తా జ్యోత్స్న మాట్లాడుతూ.. ఇంత చిన్న గ్రామంలో 50 మంది కులాంతర వివాహలు చేసుకోవడం అందరమూ హర్షించదగ్గ విషయమని అన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ముందు ముందు ఎంతైనా ఉందన్నారు. ఈ విషయాన్ని సామాజికంగా ప్రతి ఒక్కరూ గుర్తించికుని అవగాహన పెంచుకొని కులాంతర వివాహలకై పాటుపడాలని అనానరు. కుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. మారుతున్న సమాజ రుగ్మతలకు అనుగుణంగా కులాలను పరిగణలోకి తీసుకోకుండా అంతా ఒకే కులం అన్న భావనతో ఒకే సమాజంలో జీవించాలని సూచించారు. అనంతరం కులంతార వివాహం చేసుకున్న పలు జంటలను సన్మానించి మెమటో అందించి వారి సాధిక బాధకాలను అడిగి తెలుసుకుని సమస్యలుంటే సంప్రదించాలని సూచించారు. అనంతరం గ్రామంలో కులంతర వివాహాలను ప్రోత్సహించిన సర్పంచ్ సింగం శ్రీలత చంద్రయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన సంఘం అధ్యక్షులు ఎండి వహీద్, ఉపాధ్యక్షులు



యదార్ల జ్యోతి, డిఎల్ జగదీశం, యూసుఫ్, ప్రధాన కార్యదర్శి డిఎల్ కృష్ణచంద్, సహాయ కార్యదర్శి కందకాల సురేష్, కార్యనిర్వాహక అధికారి బి.భాష, కార్యవర్గ సభ్యులు అనురాధ, పద్మజ, కవిత , నగేష్ బాబు, మానవ వికాస వేదిక అధ్యక్షులు తుమ్మ భాస్కర్, అమ్మ అవయవ నేత్రదాన ప్రోత్సాహక సంఘం నుండి గంజి ఈశ్వర లింగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం బుసాపురం గ్రామ కుల నిర్మూలన సంఘం కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కొమ్మ శ్రీనివాస్, ఉప కన్వీనర్ వంగ సుజాత, సలహాదారులుగా సర్పంచ్ సింగం శ్రీలత, చంద్రయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తా

**పరపతి సంఘం నూతన అధ్యక్షులు బిక్షపతి**

**ములుగు, మార్చి 26, ప్రభాతవార్త :**

మున్నూరు కాపుల అభివృద్ధికి ఐక్యతతో కృషి చేస్తానని శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి అన్నారు. ములుగు జిల్లా కేంద్రం ప్రేమ్‌నగర్ గట్టమ్మ దేవాలయం వద్ద శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం నూతన కమిటీని సంఘ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సముద్రాల రఘోత్తం, ప్రధానకార్యదర్శిగా ఎడ్ల సంపత్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా సూర రఘు, కోశాధికారిగా గాదె రాజు, ఆడిటర్‌గా సత్తు రామనాథం, డైరెక్టర్స్‌గా అనుముల సురేష్, గందె మధు, గాదె వేణు, ఆకుల రాజు, సుంకరి కిరణ్, శీలం వేణు, అకౌంటెట్‌గా చక్రపు రాజులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ ్యక్షులు బిక్షపతి మాట్లాడుతూ సంఘ సభ్యులు నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను పరపతి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, సంఘ సభ్యుల సంక్షేమానికి చట్టబద్ధంగా నిర్వహిస్తానని ఆయన అన్నారు. ప్రతి సభ్యుడిని కలుపుకొని పోయి, సమన్వయంతో సంఘం సభ్యుల అభివృద్ధికి పాటుపడుతానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## కూలిన ఇళ్లు నిరాశ్రయులైన గిరిజన కుటుంబం

**డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాంచి ఆదుకోవాలి**



వెంకటాపూర్, మార్చి 26, ప్రభాతవార్త : ఇటీవల కురిసిన అకాల వర్షానికి, ఈదురు గాలులకు మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని ఎస్‌వి కాలనీలో లావుడియా ప్రేమ్‌సింగ్–సమ్మక్కల ఇళ్లు రేకులు లేచిపోయి గోడలు కూలిపోయాయి. ఈ మేరకు వారు తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభాతవార్త ద్వారా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీ నాలీ చేసుకునే తాము రేకులతో ఏర్పాటు చేసుకున్న ఇళ్లు వర్షం, గాలి వాన బీభత్సం కారణంగా ఇళ్లు ధ్వంసమైందని వారు తెలిపారు. అధికారులు స్పందించి తమకు ఆర్థిక సహాయం అందించి, డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించాలని వారు జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు.

## కొండశిలువను పట్టుకొని కాపాడిని ఫారెస్టు వాచర్

**అభినందించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి వి. బాలాజి**

**అభినందించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్**

**బూర్గుపేట సెక్షన్ ఆఫీసర్ వాంకుడోత్ బాలాజి**

**వెంకటాపూర్, మార్చి 26, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఫారెస్టు వాచర్ జిముడ రాజుకొండశిలువను కాపాడి సమీప అడవిలోకి వదిలి వేశారు. ఆయన చేసిన ఈ మంచి పనికి బూర్గుపేట సెక్షన్ ఆఫీసర్ వాంకుడోతు బాలాజి, ములుగు రేంజ్ ఆఫీసర్ శంకర్‌లు వాచర్ రాజును అభినందించారు. వివరాలలోకి వెళితే..., లక్ష్మీదేవిపేట గ్రామంలోని కోయకుంట సమీపంలో కూలీలు కొండ శిలువను గమనించి వాచర్ రాజుకు సమాచారం అందించారు. ఆయితే దానిని ఎవరైనా చంపే అవకాశం ఉంటుందని, ఆయన వెంటనే స్పందించి అక్కడికి చేరుకున్నారు. విషయాన్ని సెక్షన్ ఆఫీసర్, ములుగు రేంజ్ ఆఫీసర్ కు తెలియపరిచి వారి సూచనమేరకు వెళ్లి పామును చాకచక్యంగా పట్టుకొని గోనె సంచిలో వేసుకొని నర్సింగాపూర్ గ్రామ సమీపంలోని అడవిలో వదిలి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ శిలువ అనే పాము విషరహితమైనదని, దాని వలన ఎవరికి ఎలాంటి ఆపాయం ఉండదని తెలిపారు. ఇలాంటి అరుదైన కొండశిలువ పాములను చంపవద్దని ఆయన తెలిపారు. కాగా కొండశిలువ సుమారు 7 ఫీట్ల 6 ఇంచులు ఉన్నట్లు రాజు తెలిపారు. వాచర్ జిముడ రాజు చేసిన పనికి గ్రామస్తులు అభినందించారు.

## యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం

**ములుగు, మార్చి 26, ప్రభాతవార్త :**

యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్య ఉంటుందని శ్రీ గురు యోగాలయం ట్రస్టు వ్యవస్థాపకులు యోగా గురు కె. శివ క్రిష్ణ అన్నారు. ములుగు జూనియర్ కాలేజిలో ఆదివారం ఉచిత యోగ శిక్షణ ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు గత 15 సంవత్సరాల అనుభవం ఉందని, ములుగులో ప్రతి నెల మొదటి ఆదివారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఉచిత యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తునా ్నమని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకో వాలని, ఉచితంగా యోగ తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

# మండలాన్ని ఎక్కిరించినా జాతీయ పంచాయతీ అవార్డ్స్

- పంచాయతీ పాలన, పనుల నిర్వహణలో పురోగతి లేనట్లేనా
- జిల్లా పంచాయతీ అధికారే, మండల ప్రత్యేక అధికారి
- అభివృద్ధి పనుల నిర్వహణ సమీక్ష సమావేశాలు, శూన్యమేనా

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం 9 విభాగాల్లో ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీల సర్పంచులను అధికారులను మండలలా వారిగా జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపిక చేసి అవార్డులను ప్రధానం చేసిన సంగతి తెలిసిందే కానీ జిల్లాలో పలు మండలాలు కొన్ని అభివృద్ధి విభాగాల్లో ప్రతిభ కనబరిచి జాతీయ పంచాయతీ అవార్డులను దక్కించుకుంటే జిల్లాలో చివరి ఏజెన్సీ మండలం అయిన కన్నాయిగూడెం మండలానికి 9 అభివృద్ధి విభాగాల్లో ఏ ఒక్క విభాగం కూడా జాతీయ పంచాయతీ అవార్డును దక్కించుకోలేక మండలాన్ని ఎక్కిరించిన పరిస్థితి నెలకొంది. మండలంలో మండల పంచాయతీ మండల పరిషత్ అధికారుల పనితీరు ఎలా ఉందో దీన్ని బట్టి అర్థమవుతుంది. అలాగే మండలానికి జిల్లా పంచాయతీ అధికారి మండల ప్రత్యేక అధికారిగా విధుల్లో ఉండి మండల పంచాయతీ అధికారి మండల ప్రత్యే అధికారిగా విధుల్లో ఉండి పంచాయతీ అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉన్న పంచాయతీలా అభివృద్ధి పనుల డొల్లతనం వారి పని విధానం ఎలా ఉందో జిల్లా జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానంతో తేటతెల్లమైంది. అంటే మండలంలో పంచాయతీల అభివృద్ధిపై నిధుల ఖర్చు జరిగిన సమావేశాలు ఉతుత్తయేన కాలాక్షపానికే చేశారా అని మండల ప్రజలు గమనించవలసిన పరిస్థితి నెలకొంది. అలాగే జిల్లా పంచాయతీ అధికారి మండల ప్రత్యేక




అధికారిగా విధుల నిర్వహణలో విధుల పర్యవేక్షణలో గ్రామపంచాయతీ అధికారులు, మండల అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఇక మండల అభివృద్ధి సాధ్యమేనా అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే మండలంలో మండల ప్రజా పరిషత్ పాలన లోపించిన సంగతి అందరికీ తెలిసిందే దీనికి తోడు ప్రజాప్రతినిధుల అధికారుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్టు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అలాగే మండలంలోని అన్ని శాఖల జిల్లా అధికారులు ఏజెన్సీ కన్నాయిగూడెం మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి మండల అభివృద్ధికి దోహదపడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే గడచిన మండల గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# అరెస్టు చేసినా .. ఆగదు ఉద్యమం

- తాడ్వాయిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో
- మోడీది దగాకోర్ పాలన - ధరలు పెంచి దగా చేస్తున్న కేంద్రం
- ఊరూర ఉప్పెన వలనే కాంగ్రెస్ ఉద్యమం - హైవేపై బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** దగాకోర్ పాలనతో అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేసే మోడీ పరిపాలనతో అరెస్టులు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఉద్యమం ఆపదని తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మండల కేంద్రానికి తరలివచ్చి జెండాలు చేతబట్టి మేడారం వెళ్ళే అర్చి గేటు నుండి నినాదాలు చేస్తూ బస్టాండ్ వరకు చేరుకున్నారు. తాడ్వాయిలోని హైవే రోడ్డుపై బైఠాయించారు. రాస్తారోకోకు దిగారు. కేంద్రంలో మోడీ పరిపాలన దగాకోర్‌గా మారిందన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చినాక సామాన్య మానవులపై భారం పడిందన్నారు. గ్యాస్, నిత్యావసర సరుకులు, వంట నూనె ధరలు ఆకాశాన్ని అంటే విధంగా ధరలు పెంచి దోపిడి చేస్తుందని ధ్వజమెత్తారు. పేదల కోసం పాటుపడుతున్న ఏఐసీసీ నేత రాహూల్‌గాంధీ అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్ పార్టీని ముందుంజలో ఉంచడంలో కీలకపాత్రను పోషిస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి నాంది పలికాడని అన్నారు. నెహ్రూ కుటుంబమే ప్రజల కొరకు పాటుపడిందన్నారు. ఇందిరా గాంధీ తరువాత వరుసగా పరిపాలించిన కాంగ్రెస్ నాయకులను బీజేపీ పార్టీ కక్ష్య పెంచుకుని అధికారంలోకి వచ్చేందుకు కుట్ర పూనిందని అన్నారు. బ్రిటిష్ పరిపాలనను తలపించే విధంగా నెహ్రూ కుటుంబంపై బీజేపీ మోడీ ప్రభుత్వం కుట్ర పెంచుకుందన్నారు. అధికారంలోకి వచ్చేందుకు రాజీవ్‌గాంధీ నుండి మొదలుకుని రాహూల్‌గాంధీ వరకు అణచి వేస్తూ జైలు పాలు చేసేందుకు ఎన్నో కుట్రలు, కుతంత్రలు పన్నిందన్నారు. ఇప్పుడు కూడా



రాహూల్‌గాంధీ పాదయాత్రలలో కాంగ్రెసన పార్టీ ఎన్నికల్లో విజయదుందుభిని మ్రోగించి అధికారంలోకి వస్తుందని, అడ్డుకోవాలనే కుట్రతో నరేంద్ర మోడీ రాహుల్‌గాంధీని పార్లమెంట్‌కు రానివ్వకుండా అనార్హత వేటు వేసి జైలుకు పంపాలన చేసి ఈ క్రమంలో ఊరూర ఉద్యమం లేసిందని, మోడీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన ప్రజలు తరిమికొట్టే రోజు వచిచందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ బొల్లు దేవేందర్, పులి సంపత్, పాక సాంబయ్య, యాసాల సిద్ధిరెడ్డి, పీరీల వెంకన్న, ఆశాడపు మల్లయ్య, మండల నాయకులు జగన్, నర్సి రెడ్డి, పాలకుర్తి రవీందర్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కోడె సతీష్‌కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురుకోళ్ళ తిరుపతి, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ తుళ్ళూరు నాగార్జున, యూత్ నాయకులు చిరువాణిగుడి సతీష్‌కుమార్, పాలకుర్తి మధు, నర్సాపురం, కామారం, గంరాగపురం, అంకంపెల్లి గ్రామాల సర్పంచ్‌లు, కాటాపురం ఎంపీటీసీ మేడిశెట్టి జయమ్మ, ఆనందం, తాడ్వాయి సీనిరయర్ నాయకులు చక్రపాణి, రంగనబోయిన సగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేనం

- 27సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు
- గురువులను సన్మానించిన విధ్యార్థులు

మంగపేట మార్చి26, ప్రభాతవార్త: మంగపేట మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకుని గెట్‌టూగెదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువులకు పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి చేత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించి ఆపాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్‌లు, నోట్ పుస్తకాలను అందించారు. మంగపేట మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలలో 1995-96సంవత్సరంలో పదవ తరగతి చదివిన వారు 27సంవత్సరాల తర్వాత కలుసుకుని పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఒకే పాఠశాలలో చదివిన వారు ఇప్పుడ ఎక్కడ ఉంటున్నారు. ఏమి చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా స్వాగతం పలికారు. వారి ఆరోగ్య పరిస్థితితిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులను 27సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనంధంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. గతంలో తమ వద్ద చదువుకుని ఉన్నత స్థానాల్లో ఉన్న వారిని చూస్తే ఆనంధంగా ఉందని ఉపాధ్యాయులు, టీచర్లు ఆనంధం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఊర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న భోజనాన్ని స్కూల్ ఆవరణలోనే అందరూ కలిసి తీసుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుమారు 40మందికిపైగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు 10మంది పాల్గొన్నారు.





# నాణ్యతలేని మాంసం విక్రయాలపై అధికారులకు పట్టింపు లేదా...?

- శుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటించని మాంసం విక్రయదారులు
- సామాన్యులను దోచుకుంటున్న మటన్, చికెన్ వ్యాపారులు
- అపరిశుభ్ర వాతావరణంలో విక్రయాలు




**గోవిందరావుపేట ప్రభాతవార్త:** వారాంతాలలో చికెన్‌కి, మటన్‌కి పెద్ద ఎత్తున డిమాండ్ ఉంటుంది. దీన్ని అలుసుగా చేసుకొని కొందరి మాసం విక్రయదారులు వారి ఇస్టానుసారంగా ధరలు పెంచుతూ సామాన్యుడు జేబుకు చిల్లు పెడుతున్నారు. సామాన్య మానవులు చికెన్, మటన్ కొనలేము తినలేము అన్నట్టుగా గోవిందరావుపేట మండల వ్యాప్తంగా పరిస్థితి నెలకొంది. మండలంలో సుమారు 50కి పైగా చికెన్, మటన్ విక్రయ కేంద్రాలు వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. సమీప మండలాల్లో చికెన్ కిలో రేటు రూ.184 కనసాగుతుండగా మండలంలో మాత్రం రూ.240కు విక్రయిస్తూ మాంసం ప్రియుల జేబుకు చిల్లు పెడుతున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే అంతా మా ఇష్టం ఇంత వరకే అమ్ముతాం ఇష్టం ఉంటే కొనుక్కో లేకపోతే లేదని మొహాన కొట్టినట్టుగా చెబుతున్నారు. కోడ్లు చనిపపోతే నష్టం వస్తుందని ఆ నష్టాన్ని ఎవరు భరిస్తారని, అందుకే ఈ ధరకు ఇస్తున్నామని కొందరు వ్యాపారులు తెలపడం హాస్యాస్పదంగా ఉంది. పత్రికలో చికెన్ ధర రూ.184 ఉండగా వీళ్లు రూ.240కి అమ్మడంతోపాటు ఇక్కడి చికెన్ వ్యాపారులు మాత్రం తగ్గేదే లేదంట తెగేసి చెబుతున్నారు. పత్రికల రేట్‌తో మాకు సంబందం లేదు పక్క మండలంతో మాకు సంబంధం లేదు అన్నట్టుగా మాట్లాడుతూన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని మాంసాహారులు కోరుతున్నారు.

**మాంసం విక్రయాలలో నాణ్యతా లోపాలు:** కొనుగోలుదారులకు నాణ్యమైన చికెన్ అందడం లేదనేది వినియోగదారుల వాదన. పౌల్ట్రీ ఫామ్‌లలో పెరిగిన కోడ్లు నిత్యం మందుల వాడకంతో పెరుగుతున్నాయి అన్నది నగ్న సత్యం. ఫామ్ నుండి వాహనాలలో తరలించడం రోజుల తరబడి చికెన్ సెంటర్ల వద్ద స్టాండ్‌లో ఉండడం వలన కొన్ని కోళ్ల అనారోగ్యం బారిన పడుతూ చనిపోతున్నాయి. ఈ విధంగా చనిపోయిన వాటిని అనారోగ్యం బారిన పడిన వాటిని కూడా వ్యాపారులు విక్రయిస్తూ కొనుగోలుదారుల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. ఇలాంటి వాటిపై నిఘా పెట్టాల్సిన ప్రభుత్వ శాఖ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉంది. దీన్ని ఆసరా చేసుకుని వ్యాపారులు మరింత రెచ్చిపోయి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూ లాభాలు ఆర్జిస్తున్నారు. వ్యాపారుల దోపిడీకి పడేది ఎప్పుడు చికెన్ కొనుగోలుదారులకు న్యాయం జరిగేది ఎలా అన్నది ఇప్పుడు మన ముందున్న ప్రశ్న. సాధారణంగా సిటీలో మునిసిపాలిటీ అధికారులు చికెన్ విక్రయ క్షేత్రాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలి కానీ అలాంటిది ఒక్కడ జరగడం లేదు. ఈ సమస్యకు పరిష్కారం ఎక్కడ అని వినియోగదారులు ఎదురుచూస్తున్నారు.

# గీతా కార్మికునికి తీవ్రగాయాలు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 26:** మండల కేద్రానికి చెందిన గొడిశాల కుమారస్వామి గీత కార్మికుడు తాటిచెట్టు పైనుండి ప్రమాదవ శాత్తు జారిపడి తీవ్రగాయాల పాలయ్యాడు. తోటి గీత కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం కుమారస్వామి ఎప్పటి లాగానే తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోపు జారి కింద పడిపోయాడని అన్నారు. స్థానిక కార్మిక సోదరులు వెంటనే 108కు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకుని కుమారస్వామిని ప్రాథమిక చికిత్స అందించి ఓ ప్రవైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అతని చేతి, మోకాలు పక్కటెముకలకు తీవ్ర గాయాలు అయ్యి ఉంటాయని నిరుపేద గీతకార్మికుడు కుమారస్వామికి ప్రభుత్వం హార్ధికి సహాయం అందించాలని గీతాకార్మిక సంఘం అధ్యక్షులు గొడిశాల రవికుమార్ గౌడ్, సభ్యులు వీరస్వామి, చంద్రమౌళి తదితరులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాసేవే నా లక్ష్యం నన్నపునేని

- ప్రారంభోత్సవాలు, పరామర్శలకు హాజరైన తూర్పు ఎమ్మెల్యే



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ చౌరస్తాలో సేవకు మారుపేరు అయిన మహేష్ కళా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్ గందె కల్పన నవీన్ హాజరై రిబ్బన్ కట్ చేసి మంచినీటిని పాదచారులకు స్వయంగా అందించారు. అనంతరం తూర్పులోని వాకింగ్ గ్రౌండ్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసి వారాహి రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించి పూరి అల్పాహారాన్ని స్వీకరించి భవిష్యత్తులో వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ నూతన వ్యాపారంలో భాగంగా తానే స్వయంగా మొట్టమొదటగా బోని చేసి యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.



**పలు కుటుంబాలను పరామర్శ...** మట్టేవాడకు చెందిన శ్రీరామ సురేష్‌కుమార్ ప్రమాదశాత్తు గాయాలపాలై గార్డియన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండమని భరోసా కల్పించారు. అలాగే ప్రముఖ వ్యాపారి మామిడాల సుధాకర్ మాతృమూర్తి నీలమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి నీలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి వారి కుటుంబానికి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్‌కుమార్‌జోషి, ఆకుతోట తేజస్విని, శిరీష్, భోగి సువర్ణ, సురేష్, మార్వడి సంఘ నాయకులు, మహేష్, కళా సమితి సభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తోట హరీష్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌పిఎస్సీ లీకేజి బాధ్యులను కఠినంగా శిక్షించాలి

- ఎల్కతుర్తి మండల బిజెవైఎం అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్




**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 26:** టిఎస్‌పిఎస్సీ లీకేజితో రాష్ట్రంలో పరీక్షలు రాసిన సుమారు ముప్పై లక్షల నిరుధ్యోగుల జీవితాలతో ఆడుకున్న భాధ్యులను కఠినంగా శిక్షించాలని ఎల్కతుర్తి మండల బిజెవైఎం అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం బిజెవైఎం మండల నాయకులు భరత్ గౌడ్ అధ్యక్షతన జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకాంత్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఏం చేసినా నడుస్తుందనే అహంకారపు ధోరణితో రాష్ట్రంలో కెటిఆర్ కెసిఆర్‌ల పాలన చేస్తున్నారని పేపర్ లీకేజిపై సంభందిత రాష్ట్ర మంత్రి వివరణ ఇవ్వాల్సింది పోయి ఏ సంభందం లేని కెటిఆర్ వివరణ ఇవ్వడంలో ఆంతర్యమేమిటో విధ్యార్థిలోకం ఆలోచించాలని అన్నారు. నిరుధ్యోగుల జీవితాల కంటే లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న కల్వకుంట్ల కవిత భవిష్యత్తు ఎక్కువేం కాదని టిఎస్‌పిఎస్సీ భాగోతం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి తెరవెనుక ఉన్న పెద్దలను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రూప్..1 ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలోకి ఇతరులు వెల్లడం చూస్తుంటే ప్రభుత్వం కనుసన్నల్లోనే లీకైనట్టు తెలుస్తుందని అన్నారు. తక్షణమే టిఎస్‌పిఎస్సీ వ్యవహారం ఓ కొలిక్కి తీసుకు రావాలని బంగార తెలంగాణలో నిరుధ్యోగుల భవిష్యత్తు అంధాకారంగా మారుతోందని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులతోనే కుప్ప కూలుతోందని హెచ్చరించారు.

# పంటపొలాలను సందర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 26:** ఇటీవల కురిసిన వడగల్ల వానలకు మండల కేంద్రంలోని గోపాల్‌పూర్, చింతల పల్లి, తదితర గ్రామాల్లో రైతులు పండించిన వరి, మొక్కజొన్న, దోస, పత్తి, కూరగాయల తోటలు పూర్తిగా నష్టపోయిన రైతులను అడిగి తెలుసుకున్నారు. నష్ట పోయిన రైతులకు ఎకరానికి 50వేల నష్టపరిహారం చెల్లించాలని లేకుంటే రాష్ట్రం ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించాల్సి న వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కిసాన్ మోర్చా అధ్యక్షులు పింగిళి వెంకట్‌రాం నర్సింహారెడ్డి, టిపిసి సభ్యులు బొమ్మెనపల్లి అశోక్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్ ఉపాధ్యాక్షులు విరాట్ తిరుపతి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌరం చరణ్ తేజ్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సాతూరి ప్రభాకర్, గొర్రె కొమురయ్య, బొక్కలపంటి రాజు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సహచరులు చేయూత



**వరంగల్ ప్రభాతావార్త మార్చి 26;** గ్రేటర్ వరంగల్ 33వ డివిజన్ లో ఇటీవల పెరుకవాడ ప్రాంతానికి చెందిన మిమ్ముల రాజేష్ (30) అనుకోకుండా అకాల మృతి చెందాడు. ఆదివారం మృతుని కుటుంబానికి అతని సహచరులు ముత్తినేని శ్రీనివాస్, రాజేష్ ఉపాధ్యాయ్ లు సంయుక్త ఆధ్వర్యంలో రెండు వియ్యం బస్తాలు మృతుని తల్లిదండ్రులు మిమ్ముల చేరాలు వరక్ష్మిలకు అందించారు. సహచరుడు అకాల మృత్య వాత పడడం వారి కుటుంబం తో పాటు సన్నిహితులకు బంధువులకు తీరని లోటని దయామయులు సామాజిక స్పృహ కలిగిన వారు వారి కుటుబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెంగని కృష్ణ, బట్ట మేకల రమేశ్, బి.బబ్లు, సూరం జనార్ధన్. బి.సతీష్, టైలర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.




# మాజీ కార్పొరేటర్‌ను పరామర్శించిన యెలుగం శ్రీనివాస్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వ్యక్తిగత సహాయకులు, మాజీ కార్పొరేటర్ కొంతం మోహన్‌కు ఇటీవలే ముక్కుకు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ జరుగగా విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్, కూడా డైరెక్టర్ యెలుగం శ్రీనివాస్ వారి నివాసిని వెళ్లి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకొని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బొల్లు సతీష్, ముఖ్య నాయకులు నంబి మురళి, దేవరరామ్ పాల్గొన్నారు.

# ఆర్ఎంపి కుటుంబానికి ఆర్థిక సాయం



**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన ఆర్ఎంపి ఎండి సాదిక్ తల్లి జైనాభి మృతి చెందగా ఆర్ఎంపి నడికూడ అసోషియేషన్ మండల అద్యక్ష కార్యదర్శులు పాశికంటి రమేష్,బెజ్జంకి రాజెందర్‌లు ఆద్వర్యంలో పరామిర్శించి ఆర్ధిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాద్యక్షులు దావు రాజిరెడ్డి,జిల్లా ఇంచార్జ ఒరుగంటి రమేష్,సలహాదారు కుసుమ శోభన్‌బాబు,కోశాదికారి మార్త సురేష్,కార్యవర్గ సభ్యులు కుసుమ రతీష్,తోటి ఆర్ఎంపిలు దాసరి జయసాగర్,యండి యాకూబ్‌పాషా,తదితరులు ఉన్నారు.

# ధర్మబిక్షం ఆశయాలను కొనసాగిద్దాం

**నెల్లికుదురు, మార్చి 26, ప్రభాతవార్త:** గౌండ్ల,గీత వృత్తిదారులకు పేద ప్రజలకు జాతిపిత ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఎంపి, ఎమ్మెల్యే ధర్మ భిక్షం ఆశయాలను కొనసాగించేందుకు ముందుకు సాగాలని గీతపని వారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ....కామ్రేడ్ ధర్మబిక్షం 12వ వర్ధంతి మండలంలోని నైనాల స్టేజీవద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు. అనంతరం గౌడ సహోదరులతో కలిసి మాట్లాడుతూ.....అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి పేదల హక్కుల గొంతుకగా నిలిచిన మహోనీయుడని గీతా, గౌడ వృత్తిదారులకు జాతిపిత అని కొనియాడారు.

**ప్రజాపోరు యాత్రను జయప్రధం చేయండి :** నేడు మండలంలో నిర్వహించే పోరుయాత్రకు అధిక సంఖ్యలో హజరై జయప్రధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసంఘం జిల్లా నాయకులు చిర్ర సత్యనారాయణ, బత్తిని అజయ్, పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, నాణెం పెంటయ్య,సోమయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.



# వల్మిడికి భద్రాచలానికి మించిన వైభోగం దక్కేలా అభివృద్ధి

## - రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



పాలకుర్తి, మార్చి26 ప్రభాతవార్త :
వల్మిడి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయానికి భద్రాద్రికి మించిన వైభోగం దక్కేలా అభివృద్ధి పరుస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని బలివీడు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే కళ్యాణ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి దేవాలయానికి ఉన్నంత ప్రాశస్త్యం చరిత్ర వల్మిడి దేవాలయానికి కూడా ఉందని ఆయన తెలిపారు. మిగతా దేవాలయాలకు భిన్నంగా వల్మిడి దేవాలయానికి ఎకరాల కొదినద స్థలం ఉందని, ఆ స్థలాన్ని ఆసరా చేసుకుని దేవాలయాన్ని విస్తృతంగా అభివృద్ధిచేసే అవకాశం మెండుగా ఉందని ఆయన అన్నారు. రాముడు నడయాడిన నేలగా, రామాయణ కర్త వాల్మీకి మహర్షి తపస్సు చేసిన గుట్టగా, వల్మిడికి చరిత్ర గుర్తింపు, గౌరవం ఉన్నాయని మంత్రి తెలిపారు. గుట్టను విస్తృతంగా అభివృద్ధి చేస్తూ దేవాలయంలో 11కోట్ల 40లక్షల రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. కళ్యాణమండపం గుట్ట మీదకు రోడ్డు వంటి సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ సైతం పాలకుర్తి, బమ్మెర, వల్మిడి గ్రామాలను కలుపుతూ ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరచడానికి అడిగిన నిధులు ఇవ్వడమే కాకుండా ప్రత్యేకచొరవ చూపుతూ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్నారని మంత్రి తెలపారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఈ మూడు దేవాలయాలను అభివృద్ధి పరుస్తున్నట్లు మంత్రి చెప్పారు. గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో వల్మిడి దేవాలయంలో ఈసారి శ్రీరామ నవమి ఉత్సవాలు శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం ఘనంగా వైభోగంగా నిర్వహించనున్నట్లు అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నవమి నాటికి కళ్యాణ మండపం గుట్ట మీదకు పక్కారోడ్డు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రోడ్లపై దుమ్ము లేవకుండా నీటిని రోడ్లపై చల్లాలి. నిరంతరం పారిశుధ్యం నిర్వహించాలి. అందుకు తగినట్లుగా సిబ్బందిని అధికారులను నియమించాలి. 50మంది మల్టీపర్పస్ వర్కర్స్, మూడు ఎంపీఓలు, 15మంది కార్యదర్శులు పారిశుధ్య సిబ్బందిని నియామకం చేసి ఉత్సవాలనుఘనంగా నిర్వ హించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళల కోసం ప్రత్యేకంగా 15మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా రాష్ట్ర మంత్రి దయాకర్ రావు తనవంతుగా వల్మిడి ఆలయం లో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాలకు రూ.5లక్షల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెకటర్ శివలింగయ్య, దేవాదాయ సంబంధిత వివిధ శాఖల అధికారులు, దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హిందీ భాషోపాధ్యాయురాలు జి.అరవిందకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం




జనగామ టౌన్, మార్చి26 ప్రభాతవార్త :
జనగామ జిల్లాకేంద్రంలోని దేవరుప్పుల మండలం మన్‌పహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో హిందీ భాషోపాధ్యాయురాలు జి.అరవింద ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంను అందుకున్నారు. శనివారం రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో హన్మకొండలోని షిర్డిసాయిబాబా మందిర్‌లో శోభకృత్నామ ఉగాది వేడుకల సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అష్టావదానం, కవిసమ్మేళనం భాషోపాధ్యాయ సంస్థ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు పోలోజు శ్రీహరి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన పురస్కారాలలో జనగామ జిల్లాకు చెందిన హిందీ భాషోపాధ్యాయురాలు జి.అరవిందకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంను అందచేసి శాలువాలతో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య, భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర జిల్లా బాధ్యులు షేక్‌హాజీనూరాని, జీవీవీ ప్రసాద్, మర్రిపల్లి రమేష్, బొల్లంకుమారస్వామి, శ్రీదేవి, ప్రవీణ్‌కుమార్, కానుగుల భద్రయ్య, అడ్లూరి వెంకటేశ్వర్లు,ఎండి.గౌస్, సిరికొండ కుమారస్వామి, ఊట్ల శ్రీనివాస్, రాయపాటి రామలింగయ్య, కృష్ణమూర్తి, గుండారపు శ్రీనివాస్, చీకోటి శ్రీనివాస్ పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీచేసిన కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్‌లో జరుగుతున్న వీవీప్యాట్స్ పనితీరు, ఈసీఎల్ కంపెనీ ఇంజనీర్లు, ప్రతినిధులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, వివిప్యాట్స్, పనితీరును జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఎన్నికల పర్యవేక్షకులు గంగాభవాని, ఎలక్షన్ డీటీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

జనగామ టౌన్, మార్చి26 ప్రభాతవార్త :
జనగామ పట్టణంలో స్థానిక బీరప్ప దేవాలయంలో జనగామ పట్టణ కురుమసంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా నూతన పట్టణ కమిటీ అధ్యక్షులుగా బాల్దె మల్లేశం కురుమ, ప్రధాన కార్యదర్శిగా జూకంటి శ్రీశైలం కురుమ, కోశాధికారిగా కేమిడి ఉపేందర్ కురుమ, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సెవెల్లిసంపత్, జిల్లా అధ్యక్షులు కంచెరాములు, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, మాజీ చైర్‌పర్సన్ బాల్దె విజయ సిద్దిలింగం, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండ బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు చిన్నం నర్సింహులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాంప్రసాద్, కౌన్సిలర్లు జూకంటి లక్ష్మీ, స్వరూప, కర్రె శ్రీను, మార్కెట్ డైరెక్టర్ సెవెల్లి మధు, కోపా కమిటీ కర్రె కృష్ణ బాల్దే సోమయ్య, యెండ్రు వైకుంఠం, సంఘ గౌరవ అధ్యక్షులు మోటె దేవేందర్, కులసభ్యులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## జనగామ అభివృద్ధికోసం 3కె రన్




జనగామ టౌన్, మార్చి26 ప్రభాతవార్త :
జనగామ అభివృద్ధికోసం ముందడుగు వేయడానికి 3కె రన్ నిర్వహించినట్లు జనగామ జిల్లా అభివృద్ధి జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు, చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన సమితి, జేఏసీ కన్వీనర్ బైరవబట్ల చక్రధర్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లా అభివృద్ధికోసం ముందడుగు వేసేందుకు గాను జనగామ చౌరస్తానుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు 3కె రన్ (ఫర్ జనగామ ఫ్యూచర్) నిర్వహించి నిరసన తెలియచేసినట్లు వారు తెలిపారు. ఈ 3కె రన్ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తుంగ కౌశిక్, వెంపటి అజయ్, చల్ల మహేష్, టీజీఎస్ నాయకులు అనిల్ చౌహాన్, టైక్వాండో మాస్టర్ ఎండి.అబ్బాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## లిబరేషన్‌లో చేరిన కళాకారుడు ఉదయ్‌కిరణ్

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి26 ప్రభాతవార్త :
మండలంలోని సముద్రాల గ్రామానికిచెందిన ప్రజా కళాకారుడు కామ్రేడ్ ఉదయ్‌కిరణ్ సీపీఐ(ఎంఎల్) లిబరేషన్‌లో ఆదివారం చేరారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా ఉదయ్‌కిరణ్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా రమేష్‌రాజా మాట్లాడుతూ ఉద్యమాలకు కేంద్ర బిందువుగా మారిన ఈ ప్రాంతంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఉద్యమాన్ని నిర్మించాలని, ప్రజాపోరాటాలను బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు తూర్పాటి సారయ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ మౌలిక వసతుల కల్పనకోసం కలెక్టర్ సమీక్ష



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభం కానున్న వైద్యవిద్యార్థులకోసం తరగతి గదులు, వసతి గృహం, కార్యాలయ పరిపాలన విభాగం తదితర సౌకర్యాల సదుపాయాల గురించి జనగామ పట్టణంలోని తదితర ప్రదేశాలను సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి సందర్శించారు. ఎంసీహెచ్‌లోని పరిపాలన భవనం నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఈసందర్భంగా ఆదేశించారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గోపాలరావు, డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ మహేందర్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధుమోహన్, మెడికల్ విభాగం ఇంజనీరింగ్‌సిబ్బంది దేవేందర్, తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో జరిగే వాస్తవిక ప్రేమకథాచిత్రం తీయడం అభినందనీయం

పాలకుర్తి, మార్చి26 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో జరిగే వాస్తవిక ప్రేమకథా చిత్రం తీయడం అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని విష్ణుపురం గ్రామ పంచాయతీకి చెందిన సుంకరి శశివర్మ దర్శకత్వంలో తీస్తున్న నూతన మూవీకి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే మూవీ చక్కగా రావాలని ఆకాంక్షిస్తూ క్లాప్‌కొట్టి షూటింగ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు సుంకరి శశివర్మ దర్శకత్వంలో నూతన మూవీ తీయడం అభినందనీయమన్నారు. శశివర్మ గొప్ప దర్శకుడుగా ఎదిగి మంచి సినిమాలు తీయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గువేరాఫిలిమ్స్ ప్రొడెక్షన్ నెంబర్ వన్ పతాకంపై తీసే నూతన మూవీకి ఈ ప్రాంతానికిచెందిన సుంకరి శశివర్మ దర్శకత్వం వహిస్తుండగా హీరోహీరోయిన్లుగా డాక్టర్ విశ్వాస్-దివ్య దత్తాత్రేయ నటిస్తుండగా మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి, కెమెరా మెన్ పవన్ గుంటుకు నిర్మాత రాము నేతృత్వంలో గ్రామీణ ప్రాంతంలో జరిగే వాస్తవిక ప్రేమకథా చిత్రం రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, పాలకుర్తి విష్ణుపురం గ్రామాల సర్పంచ్‌లు వి.యాకాంతరావు, బుర్ర కుమారస్వామి, ఎంపీటీసీ మాటూరి యాకయ్య, అర్చక జేఏసీ కన్వీనర్ డీవీఆర్.శర్మ, రమేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి వార్త

# శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో రాములవారి విగ్రహ ప్రతిష్ఠాపన



రఘునాథపల్లి, మార్చి26 ప్రభాతవార్త : మండలంలోని మాదారం గ్రామంలో శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో నవగ్రహ శ్రీ సీతారామలక్ష్మణ, ఆంజనేయ విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని వేదపండితులైన వేదిక పురోహిత రత్న అవార్డు గ్రహీత పాగాల మఠంసాయి శివప్రసాద్ చే పేద మంత్రోచ్చారణల నడుమ మొదటి రోజు గ్రామస్తులు మంగళహారతులతో ప్రతిష్ఠ విగ్రహాలకు స్వాగతం పలుకుతూ ఊరేగింపు జరిగినట్లు తెలిపారు. ఆదివారం శ్రీ మహాగణపతి పూజ, శివపుణ్యాహవచనం, పంచాచార్య, నవగ్రహ, సర్వతోభద్రమండలి ప్రధాన శంకుస్థాపన, ప్రతిష్ఠ విగ్రహాలకు పంచగవ్య, పంచామృత అభిషేకాలు, భక్త ఆంజనేయస్వామి మూల మంత్ర వాహనం కార్యక్రమం సోమవారం వేదమంత్రోచ్చారణల నడుమ యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మూడురోజులు శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ గుడి రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తాంజనేయస్వామి దేవలయానికి మాదారం గ్రామస్తులైన విగ్రహ దాతలు గొట్టం శ్యాంసుందర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులు శ్రీ సీతారామ లక్ష్మణ విగ్రహాలను, మడికొండ సులోచన -రామచంద్రరెడ్డి, కరుణ -మహేందర్‌రెడ్డి కలిసి నవగ్రహ విగ్రహాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల్నె శ్రీనివాస్, గొట్టం ముకుందరెడ్డి, అరూరి శ్రీనివాస్, ఉమ్మగోని ఉప్పలయ్య, రేసుకుమార్, వెంకటయ్య, రాజు, హరీష్ పాల్గొన్నారు.

# టీఆర్‌వీఎస్ మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

## -టీఆర్‌వీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి రాజ్‌నరేష్




జనగామ టౌన్, మార్చి26 ప్రభాతవార్త : టీఆర్‌వీఎస్ మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీఆర్‌విఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి రాజ్‌నరేష్ పిలుపునిచ్చారు. జనగామ జిల్లాకేంద్రంలోని విజయ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం(టీఆర్‌వీఎస్) జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాలోని పూసల భవన్‌లో ఏప్రిల్ 26, 27తేదీలలోజరుగు టీఆర్‌వీఎస్ మూడవ రాష్ట్ర మహాసభలను దిగ్విజయం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షు గుమ్మడి రాజ్‌నరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, జిల్లా అధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ 26, 27తేదీలలోజరుగు టీఆర్‌వీఎస్ మూడవ రాష్ట్ర మహాసభలకు జిల్లాలో ఉన్న రజకులు అధికసంఖ్యలో హాజరై దిగ్విజయం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో జనగామ జిల్లాలోని పన్నెండు మండలాల ముఖ్య టీఆర్‌వీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆచూకికోసం పోలీసులకు ఫిర్యాదు



జనగామ టౌన్, మార్చి26 ప్రభాతవార్త : జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామానికిచెందిన కూలీ పనులుచేసుకునే వ్యక్తి గత మూడురోజుల నుంచి కనపడటం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదురాలు భారతమ్మ పోలీసులకు ఇచ్చిన వివరాల మేరకు... జనగామ మండలం పెద్దపహాడ్‌కు చెందిన నర్ర అడివయ్య(45) ఈనెల 23న ఉదయం పదిగంటలకు కూలీ పనికోసం పెద్దపహాడ్‌లోని తమ ఇంటినుంచి టీఎస్ 27డి2367 నంబరుగల టీవీఎస్ ఎక్స్ ఎల్ 100సీసీ (ఆలీవ్‌గ్రీన్‌కలర్) దానిమీద బయలుదేరి ఆరోజునుంచి ఆదివారం వరకు రాలేదని, తాము తమ బంధువులు, స్నేహితులు, తెలిసిన వారి అందరిదగ్గర తన భర్త అడివయ్య ఆచూకి కోసం వెతికామని అతని జాడ తెలియరాలేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లుతెలిపారు. తన భర్త ఇంటినుంచి వెళ్లేప్పుడు బ్లూకలర్ షర్టు, బ్లూకలర్ లుంగీ ధరించి ఉన్నాడని, తన భర్తను గుర్తించి తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తి ఎక్కడైనా కనిపించినా, ఆచూకి తెలిసినా జనగామ ఎస్ఐ 8712685259 నంబర్‌కు లేదా పోలీస్‌స్టేషన్ నంబర్ 871285032 లకు సమాచారం అందించాలని తెలిపారు.

# సూర్య భగవానునికి అభిషేక మహోత్సవం

చిల్పూర్, మార్చి26 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీరాముని కార్యనిర్వాహణ స్థలంలో గ్రామప్రజలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సూర్యభగవానునికి అభిషేక మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనిర్వహణ కమిటీ అధ్యక్షులు తీగల రమేష్, పోలెపల్లి రంజిత్‌రెడ్డి, మాధవి, మాదిరెడ్డి యవ్వంత్‌రెడ్డి, ప్రవళిక, పోలెపల్లి వెంకట్‌రెడ్డి వెంకటమ్మ, పోలెపల్లి రాంరెడ్డి, సంధ్య మాదిరెడ్డి మోహన్‌రెడ్డి రమాదేవి, ఇటుకల రవి - రమా పేనుకుల యాదగిరి భాగ్యమ్మ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.

**-28న బుగులు వెంకటేశ్వరస్వామి హుండీ లెక్కింపు..:**

శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చిల్పూర్ గుట్ట గ్రామం, మండలం జనగామ జిల్లాస్వామివారిహుండీలను ఈనెల 28న ఉదయం 10.30గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షకుల ఆధ్వర్యంలో లెక్కింపు జరుగుతుందన్నారు. ఆసక్తిగలవారు హుండీ లెక్కింపులో భక్తులు గ్రామస్తులు తమ సేవలు ఆలయ ఈవో ఎన్. వెంకట్రావు, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు.

# మానవత్వాన్ని చాటుతున్న వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి26 ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామంలోని 8వ వార్డులో ఇటీవల కాలంలో బలిజహన్మంతు అనారోగ్య కారణాలతో మృతిచెందాడు. ఈసందర్భంగా ఆదివారం వైస్ ఎంపీపీ చల్లసుధీర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈవిధంగా గ్రామంలో ఎవరు మృతిచెందిన వారి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తూ వైస్ ఎంపీపీ మానవత్వాన్ని చాటుతున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, గ్రామపెద్దలు ఎండి.నసీర్, గునిగంటి పర్శరాములు, యూత్‌నాయకులు పాలకుర్తి నాగరాజు, బలిజ రాజు, గ్రామ కారోబార్, ఎండి.సలీమ్, వాటర్‌మెన్ రచ్చ శ్రీనివాస్, బిల్ కలెక్టర్ పోకల నరేష్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జనగామ కల్చరల్, మార్చి26 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలోని గ్లోరీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం సరస్వతి శిశుమందిర్, ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు 1996-97బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గురువులు హరినాథ్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నందుకు మేమందరం గర్విస్తున్నామని, మీరంతా పైస్థాయిలో ఉంటేనే మేము చెప్పిన పాఠాలకు ఒక మంచి అర్థమని వారు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని అప్పటి మధురమైన జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు రవళి, విశ్వనాథ్, సంతోష్, సురేష్, గణేష్, ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్నా..పట్టించుకోరా..

## -రహదారి దడ..తరచూ ప్రమాదాలు

**మణుగూరు రూరల్,మార్చి 26 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు-బిటిపిఎస్, భద్రాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌కు వెళ్లే ప్రధాన రహదారి నిత్యం ప్రమాదాలకు కేరాఫ్‌గా నిలుస్తోంది. బిటిపిఎస్‌కు బొగ్గు సరఫరా చేస్తున్న బొగ్గు లారీలు, ఇసుల లారీల కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మణుగూరు సిఎస్‌పి కాటా నుండి విజయనగరం వరకు అడుగుకో గోయ్యి, కంకరతేలిన గుంతలు, పూర్తిగా ధ్వంసం అయిన రోడ్లు ఎగుడుదిగుడుగా ప్రదాన రహదారి తరచూ ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రహదారి వెంట ప్రయాణం చేయాలంటే వాహనదారులు, ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. మూగ జీవాలతో పాటు అమాయక ప్రజల ప్రాణాలు మృత్యు ఢంకా మోగిస్తున్నాయి. మరికొందరు వాహనదారులు గుంటల్లో పడి గాయాలపాలైన



సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ రోడ్డుపై నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు రాకపోకలు సాగిస్తున్న రోడ్డుపై కనీసం గుంతలు పూడ్చాలన్న ఆలోచన కూడా చేయడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదివారం ఉదయం కరకగూడెం మండల నీలాద్రిపేట గ్రామానికి చెందిన మడకం ముకేష్, మడకం సోడి ఇంగే, ముకేష్ ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ద్విచక్రవాహనంపై మణుగూరు వస్తుండగా విజయనగరం వద్ద మరో ద్విచక్రవాహనాన్ని వెనుక నుండి ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా వెంటనే వారిని 108లో భద్రాచలం ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. ఇద్దరికి పరిస్థితి విషయంగా ఉన్నట్లు సమాచారం. మణుగూరు బిటిపిఎస్ ప్రధాన రహదారి రోడ్డు ప్రమాదాలను నివారించలేరా.. ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలైనా పూడ్చండి సార్లు..కొత్తగా రోడ్డు వేయకపోయినా పర్వాలేదు.. కనీసం గుంతలైనా పూడ్చాలని..గోతుల, అధ్వాన్నంగా ఉన్న రోడ్డుపై రాకపోకలు చేయలేకపోతున్నామని..గుంతల్లో రోడ్డుపై మా కళ్లెదుటే ఎందరో పడి గాయాలపాలవుతున్నారని వాహనదారులు, బిటిపిఎస్ ఉద్యోగులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బీఆర్‌ఎస్ పార్టీకి ఎటువంటి నష్టం లేదు

## -మండల అధ్యక్షుడు అన్నెం సత్యాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనంతో దుమ్ముగూడెం మండలంలోని బీఆర్‌ఎస్ పార్టీకి ఎటువంటి నష్టం వాటిల్లదని దుమ్ముగూడెం మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరంలో ఉన్న ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. కొందరు ప్రజాప్రతినిధులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని వీడినంత మాత్రాన బీఆర్‌ఎస్ పార్టీ ప్రతిష్టత తగ్గదని, బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలంతా పార్టీకి అండగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతారని ఆయన తెలిపారు.



తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజల కోసం, రైతుల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల మదిలో నిలిచిపోయాయని రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబాకర్, పెన్షన్‌లు, రైతులకు ఉచిత కరెంటు, ఇలా ఎన్నో పథకాలు చిరస్థాయిగా మిగిలిపోనున్నాయని ఆ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. దుమ్ముగూడెం మండలంలో బీఆర్‌ఎస్ పార్టీ నుండి నలుగురు ఎంపీటీసీలు గెలువగా .. అందులో ప్రగళ్ళపల్లి ఎంపీటీసీ మాత్రమే బయటకు వెళ్ళారని, మిగతా ముగ్గురు పార్టీతోనే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, తునికా కామేష్, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ దన్నిన అప్పారావు, కణితి లక్ష్మణ్, కెల్లా శేఖర్, దామెర్ల శ్రీనివాస్, మోతుక్కూరి శ్రీకాంత్, పొడియం సుబ్బారావు, జిలకర్ర గంగరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని సేవలో శ్రీ నృసింహసేవా వాహిని

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతూ కోటానుకోట్ల తెలుగు ప్రజల గుండెల్లో కొలువై ఉన్న భగవంతుడు భద్రాద్రి రాముడు అంటూ ఈ సంవత్సరం శ్రీ సీతారామ కళ్యాణం అలాగే 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కర పట్టాభిషేకం సందర్భంగా భద్రాద్రి విచ్చేస్తున్నటువంటి భక్తులకు శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో సుమారు 200 మంది వాలంటీర్లు గత మూడు రోజులుగా వివిధ రకాలైన సేవలను అందించనున్నారని సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. ఈ భద్రాద్రి పుణ్యక్షేత్రంలో ఈ సంవత్సరం శ్రీ రామనవమి, పుష్కరపట్టాభిషేకం సందర్భంగా విచ్చేస్తున్నటువంటి భక్తులకు సేవలందించడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, వివిధ ప్రాంతాల నంచి వచ్చిన ఎంతోమంది శ్రీ



నృసింహాసేవాహిని సభ్యులు వాలంటీర్లుగా తమ తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. రాములోరి కళ్యాణం మరియు పుష్ఖఱ పట్టాభిషేకం వరకు తమ సేవలను అందించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, వాలంటీర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ లోన్‌కు లబ్ధిదారుల ఎంపిక

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 26:**

ఈ నెల 28న మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో 2022-23 సంవత్సరానికి గాను టీఎస్ మైనార్టీ కార్పోరేషన్ కింద లోన్ కోసం ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు మణుగూరు ఎంపీడీవో కే.వీరబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 11 గంటలకు ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు సంబంధిత అర్హత పత్రాలు ధరఖాస్తు ఫారమ్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, కుల దృవీకరణ పత్రం , ఆదాయ దృవీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం

**అశ్వాపురం,మార్చి26,ప్రభాతవార్త.**



ఎఐసీసీ మాజీ అధ్యక్షుడు, వయనాడ్ పార్లమెంటు సభ్యుడు రాహుల్‌గాంధీపై అనర్హత వేటువేస్తూ లోక్‌సభ సచివాలయం ప్రకటించడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మండల కమిటి తీవ్రంగా ఖండించింది. శనివారం పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలు సమావేశమై దేశంలో నరేంద్ర మోడీ నియంతృత్వ పోకడలను అణచివేసేందకు ప్రజలు ఎదురు చూస్తున్నారని, 1978లో ఇందిరాగాంధీపై ఆనాటి జనతా పార్టీ అనర్హత వేటువేస్తే, 1980లో ప్రజాధరణతో ఇందిరాగాంధీ దేశప్రధానిగా పార్లమెంటులో అడుగు పెట్టారని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్‌కు పెరుగుతున్న ప్రజాధరణను ఓర్వలేక బీజేపీ కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, బట్టీలగు ంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ, కొండాబత్తుల ఉపేందర్, పాయం భద్రయ్య, ఎస్‌కే మోసిన్, కాకా రాములు, బాలినేని సురేష్, బచ్చు వెంకటరమణ, సబ్కా రాములు, మాదినేని నర్సింహారావు, చెంచల రాము తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో నవహ్నిక ధ్వజారోహణ

## -తిరుకళ్యాణ మహోత్సవంలో భాగంగా అంకురార్పణ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఆదివారం నవహ్నిక ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవంలో భాగంగా సాయంత్రం అంకురారోపణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి తిరుమంజనం, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పరిశబ్దక్షిణ రిత్విక్ టవరణం, రక్షాబంధనం, మత్స్యాగ్రహణం తదితర కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణాన్ని జరిపించేందుకు పర్ణశాలలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు శేఖర్, ప్రసాద్, శివ, రాము, ఆలయ వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణుడి గుడి నిర్మాణానికి విరాళం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో కృష్ణుని ఆయలం నిర్మాణానికి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు బూరం శ్రీనివాసరావు తనవంతు సాయంగా ఆదివారం రూ.5వేలు విరాళం అందించారు. స్థానిక పెద్దలు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు అఖిలభారత యాదవ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి డేగల ధర్మయ్య యాదవ్, డేగల భద్రం యాదవ్, నాగేశ్వరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదలకు వరం

**-మానుకోట ఎంపి మాలోతు కవిత**

*మహబూబాబాద్, మార్చి26, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణలో సిఎం కేసీఆర్ పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని కొనియాడారు. ఆరోగ్యశ్రీలో లేని వ్యాదులకు చికిత్స చేయించుకుంటే వారికి సిఎం సహాయనిధి



ద్వారా ఆర్థికసాయం అందజేస్తున్నారన్నారు. జిల్లాలో వివిధ మండలాల నుండి వచ్చిన 56మంది లబ్ధిదారులకు చెక్కులతోపాటు టీకప్పులను అందజేశారు. ప్రతిరోజు కప్పును చూసినప్పుడల్లా నన్ను మీరు గుర్తుపెట్టుకోవాలని, సిఎం సహాయనిధి ఇచ్చేవరకు ఇలానే టీకప్పులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అకాలవర్షాలకు పంటనష్టపోయిన రైతులకు దేశంలో ఎక్కడాలేనివిధంగా ప్రతి ఎకరాకు రూ.10వేల ఆర్థికసహాయం చేసిన మహనీయుడు సిఎం కేసీఆర్ అని అన్నారు. రైతుభీమా, రైతుబంధు లాంటి అనేక రైతుసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతు కష్టాలు తెలిసిన గొప్ప నాయకుడిగా సిఎం కేసీఆర్ చిరస్థాయిగా వారి మనసులో నిలిచిపోయారన్నారు. కరోణా కాలంలో కూడా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా యదావిదిగా చెక్కులను పంపిణీ చేశారు. ఇంతటి వేసవిలో కూడా కాలువల నుండి నీరు చెరువుల్లోకి తీసుకరావడానికి కారణం సీఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషా, ఆకుల రమేష్, రామునాయక్, బి.రాము, గుగులోతు గణేష్, రాజేష్, తూము సత్యం, సంపత్, పొన్నాల యుగేందర్, అసిఫ్అలీ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ ఉద్యోగుల పోరాటంలో వివోఏలు కలసిరావాలి

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు పోరాటంలో వివోఏలు కలసిరావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం వెలిశాల సుధాకర్ అధ్యక్షన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత 19సంవత్సరాలుగా మహిళలను స్వయంసహాయక సంఘాలలో సభ్యులుగా చేర్పించి రుణాలు ఇప్పించి, రికవరిలు చేయిస్తూ ఆర్థిక, సామాజిక చైతన్యాన్ని



పెంపొందించడంతోపాటు ప్రభుత్వం చేపట్టే అనేక పథకాలను ప్రజలకు చేరవేయటంలో విఓఏలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం 17606 మంది వివోఏలు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివోఏలు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని, కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, వ్యక్తిగత ఖాతాలోనే వేతనాలు జమచేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల మూడురోజుల పాటు టోకేన్‌సమ్మె నిర్వహించినా ప్రభుత్వంలో ఏమాత్రం కదలిక లేనందున ఏప్రిల్ 2వరకు ఆన్‌లైన్ సేవలు బంద్‌చేస్తున్నట్లు తెలిపారు. ఈలోపు ప్రభుత్వం స్పందించకపోతే నిరవదిక సమ్మె తప్పదని హెచ్చరించారు. అనంతరం ఎన్నుకున్న కమిటీలో జిల్లా కన్వీనర్‌గా చింత మౌనిక, కో కన్వీనర్‌లుగా నానబాల పురుషోత్తం, నీలం కృష్ణవేణిలు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో స్ట్రగుల్ కమిటీ సభ్యులు శ్రీలత, లలిత, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి రేషన్‌బియ్యం తరలింపు

**-కొనుగోలుదారులు బిహారి కూలీలేనా-సంవత్సరాలైన సివిల్‌సప్లైలో అధికారికి బదిలీ ఉండదా**

**-రేషన్‌దుకాణంలో సన్నబియ్యం అధికధరలకు విక్రయాలు-బియ్యం తరలింపునకు ప్రధానం గ్రామీణ ప్రాంతాలే**

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త*

ప్రతినెల తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సివిల్‌సప్లై ద్వారా సరఫరా చేస్తున్న బియ్యాన్ని రేషన్‌దుఖాణాలల్లో డీలర్లు పంపిణీ చేయాలి. అందుకు విరుద్ధంగా కొంతమంది రేషన్‌డీలర్లు గ్రామీణ ప్రాంతాలల్లో గుట్టుచప్పుడు కాకుండా సివిల్‌సప్లైలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది అధికారుల కనుసైగల ద్వారా ప్రజల నుండి రేషన్‌బియ్యాన్ని తక్కువ ధరలకు విక్రయాలు జరుపడమే కాకుండా రేషన్ దుకాణంలో నిల్వ ఉన్న బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అర్ధరాత్రి 12గంటల సమయం దాటిన తర్వాత వాహనాల ద్వారా తరలిస్తున్నారు. ఇదంతా ప్రజలకు తెలిసిన విషయమే. ఇలాంటి అక్రమ బియ్యం తరలింపుపై గతంలో సంబందిత శాఖ అధికారులకు పిర్యాదు చేసినప్పటికీ విచారణచేసి చర్యలు తీసుకుంటామని చేతులు దులుపిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇందులో కొంతమంది రేషన్‌డీలర్లు బియ్యాన్ని ప్రజలకు విక్రయాలు జరిపే సమయంలో ముందుగానే వారి వేలిముద్రలు వేయించుకొని సుమారు 30కిలోల బియ్యానికి కేజికి రూ.3చొప్పున నగదు చెల్లించి ప్రైవేట్ వ్యక్తులకు రూ.6చొప్పున విక్రయాలు జరుపుతున్నారు. ఇది ఇలా ఉండగా ప్రతినెలా ప్రతిరేషన్ దుకాణంలో సన్నబియ్యం బహటంగానే డీలర్లు ప్రైవేట్ వ్యక్తులకు క్వింటాకు రూ.1500 నుండి 2వేల వరకు విక్రయాలు జరుపుతున్నారు. ఈ తతాంగం అంతా సివిల్‌సప్లై అధికారులకు తెలిసేఉంటుంది. దీనిపై కొంతమంది రేషన్‌డీలర్లను వివరణ కోరగా మేము ప్రైవేట్ వ్యక్తులకు రేషన్‌బియ్యాన్ని అమ్మితే మాఒక్కరికే ఉపయోగం కాదని ఇందులో అధికారులకు కూడావాటా ఉంటుందని బహిరంగంగానే అంటున్నారు. అయినా ఇదంతా గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న బాగోతమే కదా దీనిపై అంత పట్టింపు ఎందుకని ఎదురు ప్రశ్నలు సందిస్తున్నారు. అధికారులకు తెలియంది ఒక్క బియ్యపు గింజ కూడా బయటకు పోదని అంటున్నారు. అంతేకాకుండా కొంతమంది బియ్యం అక్రమ దారులు పట్టపగలే ఆటోలల్లో కావాల్సిన చొటుకి క్వింటా నుండి మూడు క్వింటాల వరకు ప్రయాణికుల మద్యలో వేసుకొని పట్టణం నడిబొడ్డున నుండి ఏమాత్రం అనుమానాలు రాకుండా విక్రయాలు జరిపిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇదే సందర్భంలో ఫలనా ఆటో, టాటాఏస్ లలో ఇన్ని క్వింటాళ్ల బియ్యం పలానా చోటుకు వెళ్తున్నాయని సమాచారం ఉంటే వెంటనే సివిల్‌సప్లై, పోలీస్ అధికారులు నిఘా వేసి అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను నిలుపుదల చేసి తనిఖీలు చేయగా బియ్యం పట్టుబడ్డప్పటికీ తూతూ మంత్రంగానే కేసులు నమోదుచేసి జరిమానాలు విదించి వారికి కావాల్సిన చేతివాటం అందిన తర్వాత సదరు వాహనాలను విడుదల చేస్తారని అక్రమదారులే తెలుపుతున్నారు. ఇలాంటి సంఘటనలు ఈ ప్రాంతంలో అనేకం జరిగాయి. అయినా రేషన బియ్యం అక్రమదందా మాత్రం మూడు పువ్వులు, ఆరుకాయలుగాసాగుతూనే ఉంది.

**-సివిల్ సప్లైలో అధికారిదే రాజ్యం:**

డివిజన్‌కేంద్రంగా ఉన్న సమయం నుండి జిల్లా ఏర్పడ్డ తర్వాత కూడా ఆ అధికారి ఏ హోదాలో ఉన్నా ఆయన మాటే వేదంగా సివిల్ సప్లైశాఖలో చెల్లుబాటు అవుతుందని రేషన్‌డీలర్లతో పాటు అధికారి ద్వారా అనేక ఇబ్బందులు పడ్డ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నినెలల క్రితం సివిల్‌సప్లైలో వాటాల పంపకం సమయంలో అధికారులమద్య చిన్నపాటి ఘర్షణ వాతావరణం నెలకొన్నట్లు, సివిల్‌సప్లైలో పనిచేసే సిబ్బందిలో కూడా చర్చ జరిగింది. అయినా అధికారికి ఈ ప్రాంతంలో సంవత్సరాలపాటు విదులు నిర్వహిస్తున్నప్పటికీ బదిలీ ఉండదట. బదిలీ ఉండపోడానికి కారణం ఎంటో అని డీలర్లే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా అధికారులకు నెలవారి చేతివాటా ఇచ్చినంత కాలం పేదోళ్ల రేషన్‌బియ్యం మందిపాలు కాకతప్పదని మోస పోతున్న బాధితులు వాపోతున్నారు.

---

**కంటివెలుగు జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,*

కంటివెలుగు పారామెడికల్ ఆప్తాలిక్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా వాంకుడోతు భాస్కర్, ఉపాధ్యక్షులుగా వడ్లమూడి శరత్, సాయిచంద్ర, వర్కింగ్ ప్రసిడెంట్‌గా పూర్ణచందర్, ప్రధానకార్యదర్శిగా గుగులోతు వెంకన్న, జాయింట్ సెక్రటరీగా దేవర శ్యాం, అద్వ యి జర్‌గా మంద మాధవ్, ఉబాని, అంజయ్య, కోశాధికారిగా సతీష్‌లను ఎన్నుకున్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పిఎసిఎస్ మాజీ చైర్మన్‌కు పరామర్శ

*తొర్రూరు రూరల్, మార్చి26, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యానికి గురై గుండె సంబంధిత కారణాలతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన పిఎసిఎస్ మాజీ చైర్మన్ నకిరేకంటి కొమురయ్యను బిఆర్ఎస్‌జిల్లా జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ నాయకులతో కలసి పరామర్శించారు. కొమురయ్యకు రూ.10వేల ఆర్థికసాయం అందజేసి త్వరితగతిన కొలుకోని మళ్లీ బీఆర్ఎస్ పార్టీ కార్యాక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో శ్రీనివాస్‌వెంట ఎంఎస్ బాను, పిఎసిఎస్ డైరెక్టర్ కల్వకొలను జనార్ధన్‌రాజు, మాంకాల పుష్పనాథం, బీఆర్ఎస్ నాయకులు రాయిశెట్టి వెంకన్న, ధర్మారపు నాగయ్య, రాయిశెట్టి ఉపేందర్, వెల్తూరి పూర్ణచందర్, యాకేందర్, మల్లేష్, మంగళపెల్లి మురళి, చంటి, మురళి తదితరులు ఉన్నారు.

## బిఎస్పి కార్మికవిభాగం జిల్లా అధ్యక్షులుగా ఐనాల

*మరిపెడ, మార్చి26, ప్రభాతవార్త*



బహుజన సమాజ్ పార్టీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఐనాల పరశురాములును నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ చొల్లేటి మహేష్‌బాబు ఆదివారం తెలిపారు. పరశురాములు మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్, ఇతర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అందరిని కలుపుకొని ఉద్యవిస్తామన్నారు.

## సీతారామచంద్రస్వామి ఆలయం ప్రారంభోత్సవం



*మరిపెడ, మార్చి26, ప్రభాతవార్త*

ఉల్లెపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయం, ముత్యాలమ్మ దేవాలయాలను ఆదివారం శాస్రోక్తంగా పూజలు, హోమాలు నిర్వహించి ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్, సునిత దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్త తవిసి వీరభద్రం, సుజాత దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణపతిపూజ, గోపూజ, జలాధివాసం, గణేష్‌హోమం, సకల దేవతల ఆరాధన, రామచంద్రస్వామి యజ్ఞం, ముత్యలమ్మతల్లికి విశేష అభిషేకం తిదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం గ్రామవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్య సేవ్యనాయక్, వీరమల్లు, దార ఆనంద్, గ్రామపెద్దలు చలమల్ల శ్రీనివాస్‌రెడ్డి, మోర చినవెంకన్న, బొడ్డు వెంకన్న, సోమ సత్యం, లక్ష్మినారాయణ, భద్రయ్య, పెదవెంకన్న, అలువాల వెంకన్న, ఎంపిటిసి భూక్య జ్యోతిరామూర్తినాయక్, తిరుమలరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజాపోరుయాత్రకు సిపిఐ శ్రేణుల స్వాగతం

*కురవి, మార్చి26, ప్రభాతవార్త*



ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అందుకే సిపిఐ పార్టీ ప్రజాపోరుయాత్రను చేపట్టిందని ప్రజాపోరుయాత్ర కన్వీనర్ తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం యాత్ర మండలకేంద్రానికి చేరుకున్న సందర్భంగా సిపిఐ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లు సుధాకర్‌రెడ్డి, రాజ్‌కుమార్, ఇందునూరి జ్యోతి, పంజాల రమేష్, పొగుల శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, బుడమ వెంకన్న, సంఘీభావం తెలిపినవారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోతు రవికుమార్, సిపియం మండల నాయకులు సుధాకర్, దూదికట్ల సారయ్య, రాంమూర్తి, నర్సింగ్, ఉప్పలయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం
## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనికి వినతి

నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీలోని ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగుతుండగా



అదివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్యయాత్ర నేరేడుచర్లకు రాగా సిపిఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు వినతిపత్రం అంజదేశారు. సర్వేనెం.243, 244, 250, 253, 353, 4 79లోగల ప్రభుత్వ భూమి పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వాసా పల్లయ్య, వాసా కరుణాకర్, సయ్యద్ హుసేన్, తాళ్లూరి దుర్గం, మాలాబి, రహమత్ ఉన్నీసాబేగం,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి : ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త, మార్చి 26:



క్రీడల్లోనైనా, జీవితంలోనైనా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అదివారం హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేల్ ఇండియా ధన్ కా ధం ఒక్క రోజు మహిళా కబడ్డీ టోర్నమెంట్‌కు హాజరై గెలు పొందిన వారికి బహు మతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీ ణ క్రీడా అయిన కబడ్డీకి ప్రస్తుతం దేశ స్థాయిలో మంచి అదరణ లభిస్తుందన్నారు. యువత చేడు అలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామాల అభివృద్దిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాయి హాస్టల్ కోచ్‌లు శ్రీనివాస్, భాస్కర్‌రావు, నల్లగొండ సెక్రటరీ జి.కర్తయ్య, సూర్యపేట సెక్రటరీ ఎన్. నర్సింహారావు, నల్లగొండ జాయింట్ సెక్రటరీ డొనిమిక్, పీడీ వెంకట్‌రాంరెడ్డి, పీఈటీలు రాంబాబు, పరమేష్, సైదులు, నరేష్, సురేష్, నాగరాజు, లెనిన్, అన్వర్, రాము, కరుణాకర్‌రెడ్డి , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నెమరుగొమ్ములలో 27 మేకలు, గొర్రె జీవాల చోరీ

బీబీనగర్, మార్చి 26 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం నెమరుగొమ్ముల గ్రామానికి చెందిన తెల్జూరి మల్లేశంకు చెందిన సుమారు రూ.1.70 లక్షల విలువచేసే 27 మేకలు, గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి చోరీకి పాల్పడినట్లు పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు సోం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఆయన పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజుతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును సమీక్షించారు. బాధితుడు మల్లేశంను పరమార్శించి మనోధైర్యం కల్పించారు. ఈ మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని సంఘటన వివరాలు తెలుసుకుని కేసు ధర్యాప్తు జరుపుతున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జీవాల చోరీతో పెంపకం దారుడు తీవ్రంగా నష్టపోయాడని, ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలిచెలిమె ఐలయ్య, నాయకులు ఊదరి అచ్చయ్య, కొల ఐలయ్య, వంగూరి బాలరాజు, వంగూరి మహేష్, కోల మల్లేశం, రాజు తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దంతాలపల్లి, మార్చి26, ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి,ఎక్కడో పెరిగి మనమంతా ఒకచోట చేరి చదువుకున్న పాఠశాలకు సాయం చేద్దామని 1995–96 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వవిద్యార్థులు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనమంతా ఈ పాఠశాలలో చదువుకొని వివిధ హోదాల్లో ఉన్నతస్థానంలో ఉన్నావారు పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తు తరాలకు దోహదపడేవిధంగా తమవంతు సహాయసహకారాలు అందించాలని కోరారు. అనంతరం వారికి ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, రామయ్య, లలిత, జాని, పూర్వ విద్యార్థులు శిరీష, జయపాల్, సతీష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## శ్రీరామలిఖిత తలంబ్రాలు

**- బియ్యపు గింజలపై 7.52 లక్షల**

**శ్రీరామనామాల లిఖింపు**

**- తెలుగు రాష్ట్రాలలో 30 ఆలయాలకు అందజేత**

నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త





ప్రస్తుత కంప్యూటర్ యుగంలో తెల్లకాగితంపై అక్షరాలు రాయడానికి అవస్థలు పడుతున్న తరుణంలో చలువాది మల్లి విష్ణువందన సూక్ష్మంగా ఉండే బియ్యపు గింజలపై శ్రీరామనామాలు లిఖించి శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు అందజేస్తూ శ్రీరామునిపై తన భక్తిని చాటుకుంటూ పలువురి అభినందనలు అందు కుంటు న్నారు. హై ద్రాబాద్‌లోని వంద నగర్‌కు చెందిన శ్రీరామభక్తురాలు చలు వాది మల్లివిష్ణువందన ఈనెల 30న శ్రీరామనవమి సందర్భంగా నేరేడుచర్లలోని అయోధ్య కోదండ రామాలయానికి రూ.5వేల శ్రీరామ నామతలంబ్రాలు ఆలయ ధర్మకర్త పాల్వాయి రమేష్ అనిత దంపతులకు అందజేశారు. అంతేగాకుండా నూతనంగా ని ర్మించిన గరిడేపల్లి మండలం ఎల్.బి.నగర్ దేవాలయానికి రూ.3 వేలు, నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో ని రామాలయానికి రూ.10వేల శ్రీరామ నామాల బియ్యపు గింజలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణువందన మాట్లాడుతూ తాను సమాజంలో ఆధ్యాత్మికత పెంపొందించడం కోసం యువతీ యువకులకు భగవ ంతుని పట్ల మక్కువ పెంచడం కోసం ప్రతి ఒక రిలో దైవభక్తి పెంపొందాలనే లక్ష్యంతో బియ్యపు గింజలపై శ్రీరామ నామాలను 2016 నుండి లిఖిస్తున్నట్లు, ఇప్పటి వరకు 7లక్షల 52వేల 864 బియ్యపు గింజలపై మొక్కవోని దీక్షతో లిఖించానని, లిఖించిన బియ్యపు గింజలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాలలోని సుమారు 30 ఆలయాలకు పైగా అందజేసినట్లు తెలిపారు. భద్రాచలంలో నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రూ.1లక్ష, 1వేయి 116 శ్రీరామనామాల బియ్యపు గింజలు అందజేసినట్లు మరో 36 వేల శ్రీరామ నామాల బియ్య పు గింజలను ఆంధ్రప్రదేశ్‌లోని ఆళ్లగడ్డ, విజయనగరం, తెలంగాణలోని హైద్రాబాద్, కరీంనగర్ జిల్లాలోని 7 దేవాలయాలలో నిర్వహించనున్న సీతారాముల కళ్యాణ ఉత్సవాలకు సిద్ధం చేసినట్లు అవికూడా త్వరలో ఆయా ఆలయాలకు అందజేయనున్నట్లు తెలిపారు. తాను ప్రతినిత్యం 10గంటలకు పైగా బియ్యపు గింజలపై శ్రీరామనామాలను లిఖిస్తూ రోజులో అత్యధిక కాలం ఆధ్యాత్మికానికి కేటాయిస్తున్నట్లు ఈ లిఖింపు చేసి ఆలయాలకు అందజేయడంపట్ల చాలా సంతృప్తిగా ఉందని పేర్కొన్నారు.

# తొర్రూరు వార్త

## పిఎసిఎస్ మాజీ చైర్మన్‌ను పరామర్శ

తొర్రూరు రూరల్, మార్చి26, ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యానికి గురై గుండె సంబంధిత కారణాలతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన పిఎసిఎస్ మాజీ చైర్మన్ నకిరేకంటి కొమురయ్యను బిఆర్ఎస్‌జిల్లా జెడ్పీఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కొమురయ్య కు రూ.10వేల ఆర్థికసాయం అందజేసి త్వరితగతిన కోలుకోని మళ్లీ బీఆర్ఎస్ పార్టీ కార్యాక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో శ్రీనివాస్‌వెంట ఎంఎస్ బాను, పిఎసిఎస్ డైరెక్టర్ కల్వకొలను జనార్దన్‌రాజు, మాంకాల పుష్పనాథం, బీఆర్ఎస్ నాయకులు రాయిశెట్టి వెంకన్న, ధర్మారపు నాగయ్య, రాయిశెట్టి ఉపేందర్, వెల్తూరి పూర్ణచందర్, యాకేందర్, మల్లేష్, మంగళపెల్లి మురళి, చంటి, మురళి తదితరులు ఉన్నారు.

## కార్మికులంతా భద్రతా సూత్రాలను శ్రద్ధగా పాటించాలి

**- పరిశ్రమల జిల్లా అధికారి శ్రీదేవి**

మేళ్ళచెరువు మార్చి 26 ప్రభాతవార్త



మండలంలోని రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియాసిమెంట్ ప్రాంగణంలో ఆదివారం జరిగిన జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమాల సభలో పరిశ్రమల జిల్లా అధికారి శ్రీదేవి మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులందరు భద్రతా సూత్రాలను శ్రద్ధగా పాటించాలని కోరారు, ప్రియా సిమెంట్‌లో కార్మికులంతా భద్రతా సూత్రాలను పాటిస్తూ జోరో ప్రమాదాలతో ఉద్యోగ భాధ్యతలను శ్రద్ధగా నిర్వహిస్తున్నారని అభినందించారు. సాంస్కృతి కార్యక్రమా లను ఘనంగా నిర్వహించారు. ఉత్తమ కార్మికులకు, విద్యార్థులకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమాలలో జ నరల్ మేనేజర్ గుర్రప్ప, వెంకటేశ్వర్లు, చక్రధర్, శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో ఉ ద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని డిహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి ఉస్మానియా క్యాంపస్‌లో ఈ నెల 31న నిర్వహించే డిహెచ్‌పిఎస్ మొదటి మహాసభల వాల్ పోస్టర్లను ఆయన ఆదివారం ఆవిష్కరించారు. అధిక సంఖ్యలో దళితులు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు దాసరి అంజయ్య, దాసరి యాదయ్య, కిష్టయ్య, ఉబ్బు దర్శన్, రాములు, బుచ్చయ్య తదితరులున్నారు.

# శాస్త్రోక్త పూజలు.. ఘనంగా బోనాలు

## బద్దిపోచమ్మతల్లి గుడి వార్షికోత్సవం





**గూడూరు, మార్చి 26, ప్రభాతవార్త**

గూడూరులో గత సంవత్సరం నూతనంగా నిర్మించిన శ్రీబద్దిపోచమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నిర్ణయించిన విధంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయంలో కొలువుతీరి ఉన్న పోచమ్మతల్లి దేవతను పూలతో, నూతన వస్త్రాలతో అలంకరించారు. అమ్మవారి సన్నిధిలో కూడా పూజలు నిర్వహించిన అభిషేకాలు చేపట్టారు. ఆ తర్వాత ఆలయం వద్దకు తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని టెంకాలయులు, కోళ్ళ, యాటపోతులు సమర్పించుకున్నారు. వార్షికోత్సవ వేడుక సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించిన ఘట్టం ప్రతే ్యకతను సంతరించుకుంది. తల్లికి మొక్కుకున్న భకు ్తలంతా తమ ఇళ్లల్లో తయారు చేసిన బోనాలను తలలపై ధరించి శివసత్తుల పూనకాలు, డప్పు నృత్యాల మధ్య ఊరేగింపుగా గుడి వరకు తరలి వచ్చారు. తమ వెంట తెచ్చిన బోనాలను పోచమ్మతల్లికి సమర్పించారు. ఆలయ కమిటి ఆహ్వానం మేరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ బద్దిపోచమ్మతల్లి గుడికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులతో కలిసి బోనమెత్తారు. వార్షికోత్సవ వేడుకల్లో స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డిలతో పాటు పలువురు కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడారం పూజారి హత్య దారుణం ..!

- -బీజేపీ పార్టీ పరామర్శ, ఆర్థిక సహాయం
- -హత్య నిందితులను కఠినంగా శిక్షించాలి
- -ఈ దుర్ఘటన జరగడం కలకలం రేపింది
- -గోవిందరాజు పూజారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి
- -గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ





**తాడ్వాయి, ప్రభాతవార్త :**

భక్తులకు ఇలవేల్పు అయిన మేడారంలో గోవిందరాజు పూజారి హత్య జరగడం దారుణమని బిజేపీ పార్టీ ఆవేదన వ్యక్తం చేసింది. తాడ్వాయి మండలంలోని మేడారాన్ని ఆదివారం ఆ గ్రామాన్ని సందర్శించింది. గోవిందరాజు పూజారి దబ్బకట్ల రవి కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడవద్దని, గోవిందరాజు హత్య జరగడం అమానుషమన్నారు. పేదవాడైన దబ్బకట్ల రవి గోవిందరాజులు గద్దపై నిత్యం పూజలు చేస్తూ వచ్చిన వాటా ధనంతో కుటుంబాన్ని పోషించుకునేవాడని అన్నారు. ఆయనకు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. పేదవాడైన పూజారి ఇద్దరు కూతుర్లను చదివించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా సహాయ పడేదన్నారు. పూజారి హత్యకు దారితీసిన సంఘటనపై ఆరా తీసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అంతేకాకుండా పూజారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లెల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి పురుషోత్తం, జిల్లా ఉపాధ్యక్షుడు కొండూరి నరేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ హనుమంతరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సిద్ధిబోయిన పాపారావు, మండల కార్యదర్శి కొండబత్తుల లక్ష్మణ్, బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు నాగరి శ్రీకాంత్, పోరిక వెంకటరాం, ఆలకుంట చిన్న, కడారి శేఖర్, ఇర్ప సంపత్, ఎస్సీ వాగుల్‌మీరా, సాంబయ్య, తాడ్వాయి గ్రామకమిటీ అధ్యక్షులు ఆళ్ళ నవీన్, తదితరులు ఉన్నారు.

# మున్నూరుకాపుల దినోత్సవంగా శ్రీరామనవమి

**రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్‌కుమార్**

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**

శ్రీరామ నవమి పండుగను మున్నూరుకాపుల దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం సెక్రెటరీ జనరల్ హరి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పటెండ్లవాడలో హరి నర్సయ్య పటేల్, పుప్పాల నారాయణ పటెండ్ల స్మారక భవన్ సమావేశ మందిరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్న మున్నూరుకాపు సామాజిక వర్గం త్రేతాయుగం, ద్వాపరయుగాల నుంచి తమ కుల మూల పురుషుడు జనక మహారాజు కూతురు అయిన సీతాదేవి కళ్యాణం రోజును మున్నూరుకాపుల దినోత్సవంగా జరుపుకున్నారనే విషయంలో పౌరాణిక, చారిత్రక ఆధారాలున్నాయని పేర్కొన్నారు. సంఘం తరపున మున్నూరుకాపులను బిసి ఏ గ్రూప్‌లో చేర్చాలని బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహనరావుకు తగ కారణాలతో వినతిపత్రం సమర్పించామన్నారు. మున్నూరుకాపులకు ప్రత్యేక కార్పోరేషన్ రూ.1000 కోట్లతో కేటాయింపును ఆర్థికమంత్రి హరీష్‌రావును, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌లను కోరామన్నారు. సమావేశంలో జిల్లా మున్నూరుకాపు యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆరే మహేంధర్, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పుప్పాల గంగాధర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి విజయ్, ప్రధాన కార్యదర్శి క్యాస రఘునందన్‌రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు పుప్పాల విజయ, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ కృష్ణ, సోషల్



మీడియా కన్వీనర్ పుప్పాల నర్సింగారావు, నాయుకులు పుప్పాల కిషోర్‌కుమార్, వెంకటి, వొజ్జలబుచ్చిరెడ్డి, సొడాల కమలాకర్, మెట్‌పల్లి వొడ్నాల జగన్ సారంగాపూర్, నెల్ల రాజేశ్వర్‌రెడ్డి మల్యాల, రావల్లి గంగన్న గొల్లపల్లి, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన సిసిరోడ్‌ను ప్రారంభించిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

మంగపేట మండలం పురేడుపల్లి గ్రామపంచాయితీలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మలుగు శాసనసభ్యులు డాక్టర్ సీతక్క చొరవతో మంజూరైన సిసి రోడ్డు ప్రారంభోత్సవానికి హాజరై టెంకాయ కొట్టి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మగి సోమయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జయరాం రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎట్టి సారయ్య, సీనియర్ నాయకులు కొప్పుల నవీన్, యాప యాకన్న, ఇ.జగన్, మహమ్మద్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన హిందీ పండితులు రవీందర్‌రెడ్డి



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

జడ్పీహెచ్ఎస్ రాజుపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో ఉన్న యుపిఎస్ కత్తిగూడెం పాఠశాల నుండి గోద రవీందర్‌రెడ్డికి హన్మకొండ లోని అంబేద్కర్ భవనంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఎస్ఎల్‌టిపి రాష్ట్ర భాష ఉపాధ్యాయ సంఘం నుండి ఉత్తమ అవార్డు బహుమతి ప్రదానోత్సం అందుకున్నారు. ఇందుకు గాను జడ్పీహెచ్ఎస్ రాజుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్‌కి కృతజ్ఞతలతో అభినందనలు తెలిపారు. రాజుపేట ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. రవీందర్‌రెడ్డి చాలా స్నేహశీలి, హృదయ స్వభావుడు, చక్కని వాక్చాతుర్యం, మంచి భాష నైపుణ్యం, వృత్తిరీత్యా సమయస్ఫూర్తి గల ఉపాధ్యాయుడని వారు కొనియాడారు. ఇందులో భాగంగా కాంప్లెక్స పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ కలిసి వారికి అబినందనలు తెలియజేశారు.

# మెడికల్ కాలేజీ మౌలిక వసతుల కల్పనకోసం కలెక్టర్ సమీక్ష



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభం కానున్న వైద్యవిద్యార్థులకోసం తరగతి గదులు, వసతి గృహం, కార్యాలయ పరిపాలన విభాగం తదితర సౌకర్యాల సదుపాయాల గురించి జనగామ పట్టణంలోని తదితర ప్రదేశాలను సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి సందర్శించారు. ఎంసీహెచ్‌లోని పరిపాలన భవనం నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఈసందర్భంగా ఆదేశించారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గోపాలరావు, డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ మహేందర్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధుమోహన్, మెడికల్ విభాగం ఇంజనీరింగ్‌సిబ్బంది దేవేందర్, తహసీల్దార్ రవీందర్‌పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు, కార్యదర్శులు కృషి చేయాలి

- అవార్డుల ప్రధానం నిరంతర ప్రక్రియ - కార్యదర్శులు విధిగా హెల్మెట్ ధరించాలి
- ములుగు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య



**ములుగు, మార్చి 26, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ కాన ఫ్రెన్స్ హాలులో శనివారం దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం జిలా ్ల స్థాయి జాతీయ పంచాయతీల అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ క్రిష్ణ ఆదిత్యతో పాటు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇలా త్రిపాఠి, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, బుర్ర రజిత సమ్మయ్యలు హాజరయ్యారు. ఈసందర్భంగా అవార్డులు వచ్చిన ఆయా గ్రామపంచాయతీల సర్పంచులను, కార ్యదర్శులను మెమొంటోలు ఇచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిలా ్లలోని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేస్తున్నారని తెలిపారు. కోవిడ్ సమయంలో జిల్లా అధికార యంత్రాంగం, పంచాయతీ రాజ్ సిబ్బంది, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ఎనలేని కృషి చేశారని ఆయన అన్నారు. జాతీయ పంచాయతీల అవార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు ప్రణాళికాబద్ధంగా స్కూల బిల్డింగ్‌లు, సిసి రోడ్ల నిర్మాణం, నర్స రీలు, స్వచ్ఛభారత్, వైకుంఠధామాలు, క్లీన్ అండ్ గ్రీన్, బాల్యవివాహాల నిర్మూలన, నర్స రీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు వంటి అంశాలతో పల్లెలను ప్రగతి బాటలో నడిపించాలని అప్పుడే జిల్లా స్తాయి నుండి రాష్ట్రస్తాయికి జాతీయ స్థాయికి అవార్డులు పొందవచ్చునని ఆయన అన్నారు. మేడారం మహా జాతర నిర్వహణలో పంచాయతీ సిబ్బంది ప్రత్యేక అధికారులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో 9 అంశాలపై 27 అవార్డులు ప్రధానోత్సవం చేశారు. 27 మంది అవార్డులు పొందిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామ కార్యదర్శులు విధులకు వాహనాలపై వెళ్లేటప్పుడు తలకు హెల్మెట్ తప్పకుండా ధరించాలని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. గ్రామ సర్పంచులు, కార్యదర్శులు జానాభాను బట్టి నివేదికలు తయారుచేసి, చేసిన పనులకు డాక్యుమెంటరీ రూపంలో వీడియోలు, ఆడియోలు రూపొందించుకున్నట్లయితే వాటిని రాష్ట్రస్థాయికి, జాతీయ స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, సూడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ పాయం రమణ, తల్లాడ పుష్పలత, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డిఆర్డీఓ నాగపద్మజ, మండల ప్రత్యేక అధికారులు డా. అప్పయ్య, భాగ్యలక్ష్మీ, తుల రవి, డీఈఓ జి. పాణిని, డిపిఓ వెంకయ్య, డిఎల్‌పిఓ దేవరాజ్, ఎంపీటీసీలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సర్పంచులు, కార్యదర్శులు తదితరులు

# మైలారం గ్రామానికి పెద్దమ్మ గుడి, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు



**రాయపర్తి, మార్చి 26, ప్రభాతవార్త:** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆదివారం హన్మకొండలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామానికి పెద్దమ్మ గుడి ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిధులు మంజూరు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ఎర్రబెల్లి పెద్దమ్మ గుడి, ముదిరాజ్ కమ్యూనీటీ హాలుకు నిధులు మంజూరు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బెట యాకయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న, ఉపసర్పంచ్ బాధ సారయ్య, ముదిరాజ్ సర్పంచ్ బోయిని కుమార్, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్‌లో ఎస్పీ మొదటి అడుగు

- ఎస్పీ కార్యాలయంలో స్వచ్ఛ భారత్
- ఆరోగ్యమే మహాభాగ్యం : ఎస్పీ గౌస్ ఆలం



**ములుగు, మార్చి 26, ప్రభాతవార్త :** సార్వత్రిక పారిశుద్ధ్య లక్ష్యాలను సాధించే దిశగా ములుగు ఎస్పీ గౌస్ ఆలం తన కార్యాలయంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అశ్రద్ధ చేయడం వలన ఇల్లు ఆఫీసు కార్యాలయాల పరిసరాలు ఎత్త చెదారంతో నిండిపోయాయని తెలిపారు. ములుగు జిల్లా పోలీస్ సిబ్బంది అందరికీ స్వచ్ఛ భారత్ కోసం పిలుపునిచ్చారు. ములుగు జిల్లాలోని ప్రతి ఒక్క స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో సిబ ్బందితో కలిసి ముందుకు నడవాలని, స్టేషన్ ఆవరణలో, పరిసరాలలో చెత్త వేయకుండా, చెత్తకుండీలలోనే వేసే విధంగా చూడాలని సూచించారు. స్టేషన్ వచ్చే వారు తప్పని సరిగా మరుగుదొడ్లను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా హెడ్ క్వార్టర్ సిబ్బంది అధికారులు ములుగు, వెంకటాపూర్ మండలాలలో పోలీసులు నూతన ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఓఎస్డీ, అదనపు ఎస్పీ కమాండెంట్ సందానందం, ములుగు సిఐ మేకల రంజిత్ ఎస్సైలు తాజొద్దిన్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాతనేరస్థుల కార్యకలపాలపై ప్రత్యేక నిఘా

- అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు
- పాతనేరస్థులు రౌడీ షీటర్లు సత్‌ప్రవర్తన కలిగి ఉండాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త మార్చి 26;** గ్రేటర్ వరంగల్ కమీషనరేట్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలపాలు నేరాలకు పాల్పడిన పాత నేరస్థులతో పాటు, రౌడీ షీటర్ల ప్రస్తుత కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి. రంగరాథ్ పోలీస్ అధికారులను అదేశించారు. డిసిపి, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ యువతను మత్తు బానిసలుగా మారుస్తున్న మత్తు గంజాయి రహిత పోలీస్ స్టేషన్ గా గుర్తింపు వచ్చే విదంగా ప్రతిపోలీస్ స్టేషన్ అధికారి తమ పరిధిలో గంజాయి అమ్మకాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పీడీ యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. గంజాయి విక్రయాలు, వినియోగించే ప్రదేశాలను గుర్తించి వాటిపై నిరంతరం నిఘా పెట్టాలని నేరాల నియంత్రణకై ప్రతి పోలీస్ పరిధిలో విజుబుల్ పోలీసింగ్ విభాగం అవసరం వుందని అన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు మురళీధర్, అబ్దుల్ బారి, కరుణాకర్, సీతారాం, అదనపు డిసిపి పుష్పా రెడ్డి, సంజీవ్, సురేష్ కుమర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**తొర్రూరు రూరల్, మార్చి26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, గ్రామీణాభివృద్ధి రాష్ట్ర కమీషన్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని అమ్మాపురం జీకేతండాలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనాడు ఉద్యమవీరులుగా ఈనాడు నవనిర్మాణయెదులుగా పట్టుదల, అంకితభావంతో పనిచేస్తూ అపూర్వ విజయాలు సాదించిపెట్టింది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలేనని అన్నారు. పార్టీశ్రేణుల బలంతోనే 60లక్షల సభ్యత్వంతో అజేయమైన శక్తిగా బీఆర్ఎస్ ఎదిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమపథకాలు దేశంలో ఎక్కడా అమల్లోలేవని ఈ పథకాలపై అన్ని ప్రాంతాల్లోవిస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ నెల 28న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవనున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కడెం యాకయ్య, అచ్చమ్మసోమ్లనాయక్, ఉమారాణిసోమయ్య, పార్టీ ఇంచార్జ్ దొంగరి శంకర్, వీరేషం, ముద్దం వీరారెడ్డి, రవీందర్ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.



# సీఆర్పీఎఫ్ ఏ/39 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం

- -కన్నాయిగూడెం మండలంలో మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఆర్పీఎఫ్ సిబ్బంది
- -ఆరు నెలలకి ఒకసారి సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహణ
- -వైద్య శిబిరం, యువతకి ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమం
- -ముఖ్యఅతిధులుగా జిల్లా పోలీస్ అధికారులు

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ఆదివారం రోజున సివిక్ యాక్షన్ ప్రోగ్రాంను సీఆర్పీఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ రమాకాంత్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం హాజరై కన్నాయిగూడెంలో నిర్వహించిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. కన్నాయిగూడెం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడం, అందులో మెడికల్ క్యాంపును సీఆర్పీఎఫ్ సిబ్బంది ఏర్పాటు చేయడం అందరికి ఉపయోగకరమైన కార్యక్రమం అని అన్నారు. యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని యువతకి అవసరమైన ఆటవస్తువులను ఎస్పీ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సీఆర్పీఎఫ్ కామాండెంట్ రమాకాంత్ మాట్లాడుతూ.. యువత చదువులతో పాటు ఆటల్లో రాణించాలని, ఉద్యోగాల కోసం ప్రయత్నం చేసే యువతకి సీఆర్పీఎఫ్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

**మహోన్నత కార్యక్రమం...:** మండలంలోని 39 బెటాలియన్ సీఆర్పీఎఫ్ కమాండెంట్ రమాకాంత్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం ఆదివారం కన్నాయిగూడెం ఆశ్రమ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. గతంలో కూడా కన్నాయిగూడెం మండలం వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సీఆర్పీఎఫ్ సిబ్బంది తెలిపారు. ప్రతి ఆరు నెలలకి ఒకసారి సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అవసరమైన నిధులను తమ సిబ్బంది జీతాల నుంచి నెల నెల కొంత మేర పొదుపు చేసి ప్రజలకి అవసరమైన సౌకర్యాలని కల్పించడం జరుగుతుందని తెలిపారు.

**భోజన సదుపాయాలు:** కన్నాయిగూడెం మండలంఓ సీఆర్పీఎఫ్ సిబ్బంది పెద్ద ఎత్తున సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహిస్తుండటంతో మండలంలోని మారుమూల ప్రాంతం నుంచి అనేక మంది ప్రజలు ఉదయం పూటనే వస్తారని ముందే గ్రహించిన స్థానిక సీఆర్పీఎఫ్ జవాన్స్ భోజన వసతి ఏర్పాట్లు చేశారు. వృద్ధులు, వికలాంగులు, చంటి పిల్లలతో వచ్చిన మహిళలు భోజన సదుపాయాలు చూసి పోలీస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

**విశేష స్పందన:** మండలంలో ఆదివారం సీఆర్పీఎఫ్ సిబ్బంది సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మండల ప్రజలు, ముఖ్యంగా గొత్తికోయలు చంటి బిడ్డలతో వచ్చి తమ ఆరోగ్య సమస్యలను డాక్టర్లకి వివరించి మందులు తీసుకోవడం జరిగింది. డాక్టర్ భార్గవి, డాక్టర్ అఖిల ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డీ అశోక్‌కుమార్, ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ మండల రాజు, కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్, ఏటూరునాగారం వైద్యులు వరప్రసాద్, ఏ/39 సీఆర్పీఎష్ ఇన్స్పెక్టర్ విపిన్‌కుమార్ దాస్ ఎన్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సీహెచ్. నర్సింగారావు, కే. రాఘవేంద్ర, పలువురు సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

